# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 6 జనవరి 2025

సంపుటి: 14, సంచిక: 278 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## కానిస్టేబుల్ ఆత్మహత్య



**అంబర్ పేట్ జనవరి 5(నిఘా న్యూస్)** వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ భాను శంకర్ హైదరాబాద్ అంబర్ పేటలోని తన నివాసంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కులకచర్ల పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఆయనను పది నెలల క్రితం పోలీసు అధికారులు పరిగి పోలీస్ స్టేషన్‌కు అటాచ్ చేశారు. అప్పటినుండి ఆయన పరిగి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న అంబర్ పేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కానిస్టేబుల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చుడానికి తరలించారు. భాను శంకర్ ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కేసును అంబర్ పేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కుప్పకూలిన హెలికాప్టర్

ముగ్గురి మృతి



2




ఊరుకుంటున్నాం కాబట్టే...

## హిందూ ధర్మంపై దాడులు

హైందవ ధర్మ హననానికి
హిందూ సమాజానికి క్షమాపణలు చెబుతున్నా
నిండు సభలో ద్రౌపది వస్త్రాన్ని తీస్తున్నా
మౌనంగా ఉన్న కర్ణుడు ఎలా గొప్పవాడు
హిందూ ధర్మాన్ని నాశనం చేసే సినిమాలను బహిష్కరించాలి
హైందవ శంఖారావంలో అనంత శ్రీరామ్

**విజయవాడ జనవరి 5 (నిఘా న్యూస్)** హిందూ ధర్మాన్ని నాశనం చేసే సినిమాలను ప్రతి ఒక్కరూ బహిష్కరించాలని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ పిలుపునిచ్చారు. అలా చేస్తే అటువంటి సినిమాలకు డబ్బులు రావని, అప్పుడు హిందూ ధర్మాన్ని హననం చేసే సినిమాలను తీయరని తెలిపారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో గన్నవరం సమీపంలో విశ్వ హిందూపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన 'హైందవ శంఖారావం' సభలో అనంత శ్రీరామ్ మాట్లాడారు. వ్యాస భారతం, వాల్మీకి రామాయణం భారత సాహిత్య వ్మాయానికి రెండు కళ్లు లాంటివని పేర్కొన్నారు. అలాంటి వాటినే ఎంటర్‌టైన్‌మెంట్ కోసం వక్రీకరించారని అన్నారు. సినిమాల్లో హైందవ ధర్మం మీద దాడి జరుగుతోందంటూ మండిపడ్డారు. హిందూ ధర్మానికి కళంకం కలుగుతోంది. వ్యాపారాత్మకమైన కళ, కళాత్మకమైన వ్యాపారం మూవీ అని, అయితే ఈ రెండింటినీ కలిపే క్రమంలో హిందూ ధర్మానికి కళంకం కలుగుతోందని అన్నారు. దేవాలయాలకు ఆత్మగౌరవం కోసం పెద్ద సంఖ్యలో హిందువులు తరలిరావడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు.

**అలాంటి సినిమాలను బహిష్కరించాలి**

హైందవ శంఖారావంలో అనంత శ్రీరామ్

..మిగతా 2లో

జాతీయ రాజకీయాల్లో...

# తెలుగువారు ఏరి!

**కంప్యూటర్‌ను పరిచయం చేసిన రాజీవ్ గాంధీ, ముందుకు తీసుకెళ్లిన బాబు**

- హైదరాబాద్‌లో అద్భుతమైన అంతర్జాతీయ సంస్థలు
- నగర అభివృద్ధి కోసం తెలుగు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- హైదరాబాద్‌లోనే బల్క్ డ్రగ్‌లో 35 శాతం ఉత్పత్తి
- తెలంగాణ ఆదాయంలో 65 శాతం హైదరాబాద్ నుండే వస్తోంది
- విదేశాలకు వెళ్లిన తెలుగువారంతా ఒకే వేదిక మీదకు రావడం సంతోషం
- ముగిసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలు



చట్టసభల్లో ఎవరైనా తెలుగు వారు మాట్లాడుతారా చూద్దామని ఎదురుచూసే పరిస్థితి

**హైదరాబాద్ జనవరి 5 (నిఘా న్యూస్)** విదేశాలకు వెళ్లిన తెలుగువారంతా ఒకే వేదిక మీదకు రావడం సంతోషంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హెచ్‌ఐసీసీ వేదికగా మూడు రోజుల పాటు జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభల ముగింపు కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విదేశాలకు వెళ్లిన వారికి తెలుగుతో అనుబంధం తగ్గిపోతోందని, నాలెడ్జ్ కోసం ఏ భాష నేర్చుకున్నా తెలుగును తక్కువ చేయొద్దని సూచించారు. హైదరాబాద్‌లో అద్భుతమైన అంతర్జాతీయ సంస్థలు ఉన్నాయని, నగరాభివృద్ధికి పాటుపడేందుకు తెలుగు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. రాజీవ్‌గాంధీ ఈ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసి, సాంకేతిక నైపుణ్యాన్ని అందించారు. ఆ తర్వాత నారా చంద్రబాబు నాయుడు కంప్యూటర్ యుగాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఐటీని వేగంగా అభివృద్ధి చేసే ముఖ్యమంత్రిగా నిర్ణయాలు తీసుకోవడంతో ఈరోజు ఈ ప్రాంతమంతా

..మిగతా 2లో



ద్వితీయ, తృతీయ శ్రేణి

## నగరాలకు సాఫ్ట్‌వేర్ సంస్థలు

ఆధునిక టెక్నాలజీ హబ్‌గా హైదరాబాద్

ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు

**శేరిలింగంపల్లి జనవరి 5(నిఘా న్యూస్)** కృత్రిమ మేధ (ఏఐ), ఆధునిక సాకేతికలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ విస్తరిస్తోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిభావంతులైన మానవ వనరులు, అద్భుతమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నందున కొత్త సంస్థలు సిటీ వైపు ఆసక్తి కనబరుస్తున్నాయని అన్నారు. ఆదివారం కృత్రిమ మేధ ఆధారిత సేవలు, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా డెలివరీలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన 'డేటా ఎకానమీ' నూతన వర్క్ స్టేషన్‌ను ఆయన హైటెక్ సిటీలో ప్రారంభించారు. క్వాంటమ్ కంప్యూటింగ్, డిజిటల్ ట్విన్స్, డేటా బదిలీ రంగాల్లో ఈ సంస్థ గణనీయ పురోగతిని

..మిగతా 2లో

## రాహుల్ జీ హామీని ఖాతరు చేయని రేవంత్ రెడ్డి

2

రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు బిఆర్ఎస్ పిలుపు

రైతాంగాన్ని నిలువునా మోసం చేసిన కాంగ్రెస్

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



ఏడాదిలో 55,143

## ఉద్యోగాలు ఇచ్చాం

దేశంలో మనమే టాప్: ముఖ్యమంత్రి రేవంత్

**హైదరాబాద్ జనవరి 5 (నిఘా న్యూస్)** వెనుకబడిన రాష్ట్రమైన బిహార్ నుంచి అత్యధికంగా ఐఏఎస్‌లు వస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అక్కడ ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లే ఎక్కువ మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సివిల్స్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించి, ఇంటర్వ్యూకు

..మిగతా 2లో

వైసీపీ కుంభకోణాలపై

## త్వరలోనే యాక్షన్ షురూ

విశాఖకు భారీగా ఐటీ కంపెనీలు

రాష్ట్ర మంత్రి లోకేష్ వెల్లడి



2

ఎండోమెంట్ యాక్ట్ రద్దు చేసి...

## దేవాదాయ శాఖను ఎత్తేయండి



హిందూ దేవాలయాలను హిందువులకు అప్పచెప్పాలి

బజరంగ్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్

కోరుట్లలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో త్రిశూల్ దీక్ష

**కోరుట్ల జనవరి 5 (నిఘా న్యూస్)** జగిత్యాల జిల్లా కోరుట్లలో విశ్వ హిందూ పరిషద్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో త్రిశూల్ దీక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్త లింగంపేట ధనుంజయ్ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని రక్షించడం ప్రతి ఒక్క యువకుడిని దేశ భక్తుడిగా తయారు చేయడమే కాకుండా భారతదేశ రక్షణ కోసం జాతీయ భావాలు నింపి ప్రతి కుటుంబంలో బజరంగ్ దళ్ కార్యకర్తను తయారు చేయడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. డాక్టర్ రామ్ సింగ్ మాట్లాడుతూ ప్రలోభాల ద్వారా ఇతర మతంలోకి వెళ్లినటువంటి వారిని తిరిగి ఘర్ వాపసి ద్వారా స్వధర్మం హిందూ మతంలోకి తీసుకురావడమే ముఖ్య ఉద్దేశమని లవ్ జిహాద్

..మిగతా 2లో



2

పెళ్లికాని జంటలకు

## రూమ్‌లు ఇవ్వరు

ఓయో కొత్త చెక్-ఇన్ పాలసీ

నేడు ఏసీబీ, రేపు ఈడి

## విచారణ

కేటీఆర్ హాజరయ్యేనా?

ఫార్ములా ఈ-రేస్ కేసులో

సోమవారం మరో కీలక పరిణామం




**హైదరాబాద్ జనవరి 5 (నిఘా న్యూస్)** ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ అధికారుల విచారణకు కేటీఆర్ హాజరవుతారా లేదా అనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 6న విచారణకు హాజరు కావాల్సిందిగా కేటీఆర్‌కు రెండు రోజుల క్రితం ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో విచారణకి కేటీఆర్ వస్తారా లేక సమయం కోరుతారా అనే అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ ఆయన విచారణకు రాకుంటే.. విపక్షాలు విమర్శించే అవకాశం ఉంది. కాబట్టి ఖచ్చితంగా విచారానికి హాజరవుతారనే వినికిడి ఎక్కువగా వినిపిస్తుంది. ఒకవేళ ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరైతే ఫార్ములా ఈ రేసులో అసలేం జరిగిందనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఆయన సమాధానాల ఆధారంగానే ఏసీబీ అధికారులు ముందుకు వెళ్లనున్నారు. ఈ కేసులో క్వాష్ పిటిషన్‌పై తుది తీర్పు వెల్లడించే వరకు కేటీఆర్‌పై చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. కాబట్టి ఏసీబీ

..మిగతా 2లో

ఇక నుండి కొత్తగూడెం

## మున్సిపల్ కార్పొరేషన్



గరీబీపేట కేంద్రంగా
త్వరలో విమానాశ్రయం
సర్వే కోసం నిధులు విడుదల
చేసిన ప్రభుత్వం


2

ముఖ్యమంత్రికి, మంత్రులకు
కృతజ్ఞతలు తెలిపిన కూనంనేని

హైదరాబాద్-విజయవాడపై ...

## ఆరు లేన్ల జాతీయ రహదారి

మే మొదటి వారంలో రహదారి
విస్తరణ పనులు ప్రారంభం
జాతీయ రహదారిపై
17 బ్లాక్ స్పాట్లు గుర్తింపు
రోడ్లు భవనాల శాఖ మంత్రి
కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



2

# వైసీపీ కుంభకోణాలపై త్వరలోనే యాక్షన్ షురూ



**విశాఖపట్నం జనవరి 5 (నిఘా న్యూస్)** ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర కోసం జగన్ చేసిందేమీ లేదని, కనీసం రైల్వే జోన్‌కు భూమి కూడా ఇవ్వలేదని, ఒక్క ఐటీ కంపెనీ తీసుకురాలేదని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖ కలెక్టరేట్‌లో సమీక్ష అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. '2014 నుంచి ఎన్డీయే ప్రభుత్వ నినాదం ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని - అభివృద్ధి వికేంద్రీకరణ. ఇందులో భాగంగా దాదాపు ఐదు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాము. ఇప్పటికే పూర్తైన ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. రైల్వే జోన్ అందరి కల. జోనల్ హెడ్ క్వార్టర్ విశాఖలో ఉండాలని ఉత్తరాంధ్ర ప్రజలు కోరుకుంటున్నారు. హెడ్ క్వార్టర్ ఏర్పాటు చేసేందుకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఇవే కాకుండా రైల్వేకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు.

### ఐటీ కేంద్రంగా విశాఖ

విశాఖను ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దుతామని.. ప్రస్తుత పెట్టుబడుల ద్వారా దాదాపు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని లోకేశ్ తెలిపారు. 'విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు. తప్పుడు ప్రచారాలు మానుకోవాలి. వైసీపీ ఫేక్ పార్టీ. ఉత్తరాంధ్రకు వైసీపీ ఐదేళ్లలో ఏం చేసింది. ఒక్క ఐటీ కంపెనీ తీసుకురాలేదు. ఉన్న కంపెనీలు వెళ్లిపోయాయి. టీసీఎస్ మేం తీసుకువచ్చాం. రుషికొండ తప్ప వైసీపీ హయాంలో ఉత్తరాంధ్రకు చేసిందేమీ లేదు. మేం డేటాసెంటర్ తీసుకువస్తే మహారాష్ట్రకు తరిమేశారు. లులూ తరిమేశారు. హెచ్ఎస్‌బీసీ మూతపడింది. హుద్ హుద్, తిత్లీ తుఫాను, విజయవాడ వరదల సమయంలో సాయం ప్రకటించిన జగన్ రెడ్డి.. ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలి. రాష్ట్ర సమగ్రాభివృద్ధి మా నినాదం అని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజుల్లో రూ.1000 పెన్షన్ పెంచామని లోకేశ్ అన్నారు. 'దేశంలో ఏ రాష్ట్రంలో ఇంత పెన్షన్ ఇవ్వడం లేదు. అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం. దీపం పథకం అమలు చేస్తున్నాం. తల్లికి వందనం డేట్స్ ఇచ్చాం. రైతులకు ఇవ్వాల్సింది కూడా తేదీలు ప్రకటించాం. మత్స్యకారులకు ఇస్తున్నాం. గత ప్రభుత్వ బకాయిలన్నీ మేం చెల్లిస్తున్నాం. ఎన్టీఆర్ వైద్యసేవకు రూ.1800 కోట్లు బకాయిలు పెడితే మేం చెల్లిస్తున్నాం. మేం పారిపోవడం లేదు. ప్రతి నెల రూ.4వేల కోట్ల డెఫిసిట్‌తో బడ్జెట్ నడుస్తోంది. జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఇబ్బందులు పడుతోంది. వైసీపీ విధ్వంసం వల్లే ఇదంతా. పారిశ్రామిక వేత్తలను వైసీపీ ఇబ్బందులు పెట్టడంతో వారు పెట్టుబడులు పెట్టేందుకు భయపడుతున్నారు.' అని చెప్పారు. గిరిజనులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. 'అరకు కాఫీని రూ.300 కోట్ల నుంచి మూడు వేల కోట్ల బ్రాండ్‌కు తీసుకువెళ్తాం. గంజాయి నియంత్రణకు ప్రత్యేకంగా ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. అదనంగా నిధులు కూడా కేటాయిస్తున్నాం. ప్లాంటేషన్‌ను కట్టడి చేస్తాం. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో డ్రగ్స్ వద్దు బ్రో నినాదంతో ముందుకు వెళ్తున్నాం. బీసీల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎస్, డీజీపీ, టీటీడీ ఈవో బీసీ సామాజికవర్గాలకు అవకాశం కల్పించాం. మంత్రులందరం కలిసికట్టుగా పనిచేస్తున్నాం. లోపాలు ఏవైనా ఉంటే ఓపెన్‌గా మాట్లాడుకుంటున్నాం. వైసీపీది దుష్ప్రచారం మాత్రమే, మేం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. జగన్ సెక్యూరిటీతో పోల్చుకుంటే చంద్రబాబుది 30 శాతమే అని పేర్కొన్నారు.




## ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చాం

మొదటి పేజీ తరువాయి...

ఎంపికైన 20 మంది అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించారు. ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ నుంచి సివిల్స్ అభ్యర్థులకు సాయం చేస్తున్నట్లు తెలిపారు. బీహార్‌ను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు చెప్పారు. దీన్ని ఆర్థిక సాయంగా కాకుండా ప్రోత్సాహకంగా భావించాలన్నారు. వీరంతా సివిల్స్‌లో విజయం సాధించి తెలంగాణకే రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ అధికారులు కేంద్రంలో ఉన్నా రాష్ట్రం కోసం కృషి చేయాలి. మా ప్రభుత్వం వచ్చాక ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చాం. ఇది దేశంలోనే రికార్డు. పదేళ్లలో పేరుకుపోయిన ఖాళీలను భర్తీ చేస్తూ ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తున్నాం. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలబడింది. గతంలో ఎన్నడూ 563 గ్రూప్ 1 ఉద్యోగాలు ఇవ్వలేదు. 14 ఏళ్లుగా వీటి నియామకాలు చేపట్టలేదు. ఇన్ని ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేక అడ్డుకునే కుట్ర చేశారు. గ్రూప్ 1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం. ఈ విషయంలో కోర్టులు ప్రభుత్వానికి అండగా నిలిచాయి. మార్చి 31 లోపు ఈ నియామకాలు పూర్తి చేస్తాం." అని రేవంత్‌రెడ్డి తెలిపారు. నిలబడింది. గతంలో ఎన్నడూ 563 గ్రూప్ 1 ఉద్యోగాలు ఇవ్వలేదు. 14 ఏళ్లుగా వీటి నియామకాలు చేపట్టలేదు. ఇన్ని ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేక అడ్డుకునే కుట్ర చేశారు. గ్రూప్ 1 పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం. ఈ విషయంలో కోర్టులు ప్రభుత్వానికి అండగా నిలిచాయి. మార్చి 31 లోపు ఈ నియామకాలు పూర్తి చేస్తాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు.



## నేడు ఏసీబీ, రేపు ఈడి విచారణ

మొదటి పేజీ తరువాయి...

విచారణకు కేటీఆర్ హాజరైనా అరెస్టు చేసే పరిస్థితులు ఉండవని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

### ఏడో తేదీన విచారణకు రావాలని ఈడీ నోటీసులు

ఇక ఆరో తేదీన ఏసీబీ విచారణ ముగిసిన తర్వాత.. ఆ మరుసటిరోజే, అంటే ఏడో తేదీన ఈడీ అధికారుల ఎదుట ఆయన హాజరు కావాల్సి ఉంటుంది. మరి ఈ రెండు దర్యాప్తు సంస్థల ముందు ఆయన హాజరవుతారా లేదా అనే సస్పెన్స్ కొనసాగుతోంది. ఏసీబీ ఎదుట హాజరై ఈడీ ముందు హాజరయ్యేందుకు కేటీఆర్ సమయం కోరే అవకాశం కూడా ఉందనే చర్చ జరుగుతోది. మరోవైపు ఈడీ నోటీసులపై హైకోర్టును ఆశ్రయించాలా వద్దా అనే అంశంపై బీఆర్ఎస్ లీగల్ టీంతో కేటీఆర్ ఇప్పటికే పలుమార్లు చర్చించినట్లు సమాచారం.

## కుప్పకూలిన హెలికాప్టర్ ముగ్గురి మృతి

**న్యూఢిల్లీ జనవరి 5 (నిఘా న్యూస్)** ఇండియన్ కోస్ట్‌గార్డ్‌కు-ఐసీజీ చెందిన హెలికాప్టర్ ఒకటి గుజరాత్‌లోని పోర్‌బందర్ తీరంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు సహా ముగ్గురు సిబ్బంది మృతి చెందారు. కోస్ట్‌గార్డ్ గార్డ్ ఎయిర్ ఎన్‌క్లేవ్‌లో ఇది కూలిపోయినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఐసీజీ అధికారులు ప్రకటించారు. ఈ హెలికాప్టర్ ప్రయాణం మొదలుపెట్టాక సాంకేతిక సమస్యలను ఎదుర్కొంది. ఆ తర్వాత కొద్దిసేపటికే అది కూలిపోయింది. దీనిపై కోస్టు గార్డు ఇప్పటికే దర్యాప్తు చేపట్టింది. ఇప్పటికే ఏఎల్‌హెచ్(అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్) హెలికాప్టర్లలో కీలకమైన రక్షణ చర్యలకు హిందూస్థాన్ ఏరోనాటికల్ సంస్థ ఇప్పటికే చర్యలు చేపట్టింది. గతేడాది కూడా ఈ శ్రేణికి చెందిన హెలికాప్టర్లు ప్రమాదాలకు గురయ్యాయి. డిజైన్ సమస్యలు ఉండటం వల్ల చాలా చోట్ల వీటిని వాడటం లేదు. గతేడాది మార్చి 8న నౌకాదళానికి చెందిన ఏఎల్‌హెచ్ ధ్రువ్ ముంబయి తీరంలో ప్రమాదానికి గురైంది. అందులోని ముగ్గురుని నేవీ పెట్రోలింగ్ ఎయిర్‌క్రాఫ్ట్‌తో రక్షించారు. ఈ ఘటన తర్వాత ఏఎల్‌హెచ్ హెలికాప్టర్ల వినియోగాన్ని త్రివిధ దళాల్లో నిలిపివేశారు. కొన్నాళ్లకు సైన్యం వీటి సేవలను పునరుద్ధరించింది. అనంతరం కొన్నాళ్లకే మరో హెలికాప్టర్ కూలిపోయింది. అప్పుడు నాడు సాంకేతిక లోపం తలెత్తడం వల్ల జమ్ముకశ్మీర్‌లోని కిశ్త్‌వాడ్ జిల్లా అటవీ ప్రాంతంలో అత్యవసరంగా దించేందుకు ప్రయత్నిస్తుండగా ఈ హెలికాప్టర్ కుప్పకూలింది. ఆ ఘటనలో తెలంగాణకు చెందిన టెక్నికల్ నిపుణుడు పబ్బల్ల అనిల్(29) మృతి చెందారు.

## హైదరాబాద్-విజయవాడపై ... ఆరు లేన్ల జాతీయ రహదారి




**చిట్యాల జనవరి 5 (నిఘా న్యూస్)** రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా నల్గొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి చౌరస్తాలోని దాబాలో డ్రైవర్లకు కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కంటి పరీక్ష శిబిరాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించి, వారికి ఉచితంగా కళ్ల జోళ్లను పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సీట్ బెల్ట్ ధరించాలని, కళ్ల సమస్యలు ఉన్నవారు తరచూ పరీక్షలు చేయించుకోవాలని మంత్రి కోమటిరెడ్డి సూచించారు.

## జాతీయ రాజకీయాల్లో... తెలుగువారు ఏరి!

మొదటి పేజీ తరువాయి...

అత్యంత ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో అభివృద్ధి జరుగుతోంది. ఈ అభివృద్ధి ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనకు అవకాశాలు కల్పిస్తోంది. ఆర్థికంగా అభివృద్ధిపథం వైపు నడిచేందుకు ఉపయోగపడుతోంది. అందుకు కొనసాగింపుగా వైఎస్ఆర్ హయాంలో ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ, ఫార్మా రంగాల్లో పెట్టుబడులతో మరింత ముందుకు తీసుకెళ్లారు. తెలంగాణ ఆదాయంలో 65 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోంది. అందుకు కారణం ఆనాటి ముఖ్యమంత్రులు తీసుకున్న నిర్ణయాలు. దేశ రాజకీయాల్లో నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, నందమూరి తారక రామారావు ఎంతో కీలకంగా వ్యవహరించారు. ఆ తర్వాత వెంకటస్వామి, జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు జాతీయ రాజకీయాల్లో ప్రభావం చూపించారు. రెండు మూడు తరాలకు మధ్య చంద్రబాబు నాయుడు, వైఎస్ఆర్ ప్రభావం చూపించినా, ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లింది. సీజేఐగా జస్టిస్ ఎన్వీ రమణ, ఉప రాష్ట్రపతిగా ఎం.వెంకయ్యనాయుడు, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా జైపాల్‌రెడ్డి రాణించిన సందర్భాల నుంచి, చట్టసభల్లో ఎవరైనా తెలుగు వారు




మాట్లాడుతారా చూద్దామని ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్‌లో 35 శాతం మన హైదరాబాద్ నుంచి తెలుగువాళ్లే ఉత్పత్తి చేస్తున్నారంటే ఇది మనందరికీ గర్వకారణం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## పెళ్లికాని జంటలకు రూమ్‌లు ఇవ్వరు

**న్యూఢిల్లీ జనవరి 5 (నిఘా న్యూస్)** ప్రముఖ హోటల్ అగ్రిగేటర్ ఓయో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త చెక్-ఇన్ పాలసీ తీసుకొచ్చింది. ఈ ఏడాదిలో అమల్లోకి వచ్చే కొత్త మార్గదర్శకాలు పరిచయం చేసింది. అందులో భాగంగా ఇకపై పెళ్లికాని జంటలు రూమ్ బుక్ చేసుకునేందుకు వీలుండదు. ఈ నిబంధనలు తొలుత మీరట్ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని కంపెనీ ఆదివారం వెల్లడించింది. ఓయో సవరించిన పాలసీ ప్రకారం.. ఇకపై పెళ్లికాని జంటలకు రూమ్‌లు ఇవ్వరు. కొత్త చెక్-ఇన్ పాలసీ ఆధారంగా, ఇకపై ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లోనైనా రూమ్ బుకింగ్ సమయంలో అన్ని జంటలు పెళ్లి చెల్లుబాటు అయ్యే రుజువును సమర్పించాల్సి ఉంటుంది. అంటే ఖచ్చితంగా పెళ్లిని నిర్ధారించే ఐడీ ప్రూఫ్ చూపించాల్సి ఉంటుంది. ఏదైనా సందర్భంలో ఇలాంటి బుకింగ్‌లను తిరస్కరించే విచక్షణాధికారాన్ని ఓయో తన భాగస్వామి హోటళ్లకు అందించింది. మేరఠ్‌లోని తన భాగస్వామ్య హోటళ్లలో తక్షణమే దీన్ని అమల్లోకి తీసుకురావాలని నిర్దేశించింది. గ్రౌండ్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా కంపెనీ దీన్ని మరిన్ని నగరాలకు విస్తరించే అవకాశం ఉందని సంబంధిత వ్యక్తులు తెలిపారు. మీరూ కావచ్చు ఓ మస్క్.. ఓ జుకర్ బర్గ్. ఓయో సురక్షితమైన, బాధ్యతాయుతమైన ఆతిథ్య పద్ధతులను అమలు చేసేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఓయో నార్త్ ఇండియా రీజియన్ హెడ్ పవాస్ శర్మ అన్నారు. కుటుంబాలు, విద్యార్థులు, ఒంటరిగా ప్రయాణం చేసేవారికి సురక్షితమైన వసతులు అందించే బ్రాండ్‌గా నిలవాలని ఓయో భావిస్తోంది. అందులో భాగంగానే తాజాగా కొత్త చెక్ -ఇన్ పాలసీ తీసుకొచ్చింది. కస్టమర్ల విశ్వాసం పెరిగి, బుకింగ్ లు పెరిగేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందన్నారు. అయితే వ్యాలిడ్ ప్రూఫ్‌గా ఏయే పత్రాలు చూపించాలనే దానిపై స్పష్టత ఇవ్వలేదు.

## ఎండోమెంట్ యాక్ట్ రద్దు చేసి... దేవాదాయ శాఖను ఎత్తేయండి



మొదటి పేజీ తరువాయి...

బారి నుండి హిందూ యువతలను రక్షించడం,గో రక్షణ చేయడం, హిందూ ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నటు వంటి వారిని సన్మార్గంలో నడిచేలా చేయడం సేవా,సురక్ష, సంస్థాన్ మూడు నినాదాల ద్వారా బజరంగ్ దళ్ కార్యకర్తలు లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం త్రిశూల్ దీక్ష ద్వారా జరిగిందని ప్రభుత్వాధినంలో ఉన్నటువంటి ఎండోమెంట్ యాక్ట్ రద్దు చేయాలని దేవాలయాల స్వయం ప్రతిపత్తిని హిందువులకు అప్పచెప్పాలని హిందువుల దేవాలయాలలో పని చేస్తున్నటు వంటి అన్యమతస్తులకు ఎటువంటి స్థానం లేదని అన్నారు. బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు త్రిశూల్ దీక్ష కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. బజరంగ్దళ్ కార్యకర్తలు కోరుట్ల పట్టణ పురవీధుల గుండా హనుమాన్ ధ్వజాలను పట్టుకుని జై శ్రీరామ్ నినాదాలతో పద సంచలనం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్,బజరంగ్దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు,విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్,ప్రధాన వక్త ధనుంజయ్, ఆల్లె మధు,జిల్లా అధ్యక్షుడు పద్మాకర్,జిల్లా కార్యదర్శి గజం రాజు,జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారం,జిల్లా బజరంగ్దళ్ కన్వీనర్ రోహిత్,కో కన్వీనర్ మనోహర్,చెట్పల్లి శంకర్,కోయల్కర్ శివ,గొడికె విజయ్, వెంకటేష్,జయ ప్రకాష్,వివిధ హిందూ సంస్థ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఊరుకుంటున్నాం కాబట్టే... హిందూ ధర్మంపై దాడులు

మొదటి పేజీ తరువాయి...

క్షమాపణలు చెబుతున్నా ఫిల్మ్ ఇండస్ట్రీలో జరిగే తప్పులను ఆ రంగానికి చెందిన వ్యక్తిగా బాహాటంగానే విమర్శిస్తున్నానని, ఇప్పటి వరకు మూవీస్‌లో జరిగిన హైందవ ధర్మ హననానికి హిందూ సమాజానికి క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. పురాణాలు ఇతి హాసాల గొప్పతనాన్ని మూవీస్‌లో తగ్గించి క్యారెక్టర్స్ మార్చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చరిత్రను వక్రీకరించి హిందూ ధర్మాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. వాల్మీకి, వ్యాసుడు రచనలను ఎంటర్‌టైన్‌మెంట్ కోసం వక్రీకరిస్తున్నారని తెలిపారు. 15 సంవత్సరాలుగా ఆ వ్యక్తికి పాటలు రాయలేదు. కృష్ణా జిల్లాకు చెందిన డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్ ఈ పొరపాటు చెప్పకపోతే ఎలా అని, పాత్రల ఔన్నత్యాన్ని మారిస్తే హైందవ ధర్మాన్ని ఆచరించినట్టు కాదని అనంత్ శ్రీరామ్ అన్నారు. నిండు సభలో ద్రౌపది వస్త్రాన్ని తీస్తున్నా మౌనంగా ఉన్న కర్ణుడు గొప్పవాడు ఎలా అవుతారని ప్రశ్నించారు. భారతం, రామాయణం, భాగవతాల్లో పురాణాలను ఇష్టం వచ్చినట్టు మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వక్రీకరణలు, అభూత కల్పనలు చేస్తున్నా మనం చూస్తూ ఊరుకుంటున్నామని అన్నారు. షూటింగ్‌లో, పాటలలో ఎన్నో రకాల అవమానాలు జరిగాయని వ్యాఖ్యానించారు. ఒక డైరెక్టర్ పాటలో 'బ్రహ్మాండ నాయకుడు' అనే పదం ఉండ కూడదని చెబితే 15 సంవత్సరాలుగా ఆ వ్యక్తికి తాను పాటలు రాయలేదని తెలిపారు. హిందూ ధర్మాన్ని అవమానించేలా తీసిన మూవీస్‌ని ప్రభుత్వం నిషేధించాలని, లేదంటే హిందువులే పూర్తిగా వాటిని బహిష్కరించాలని పిలుపునిచ్చారు. అప్పుడే హిందూ ధర్మానికి ఒక గౌరవం, గుర్తింపు ఉంటాయని అనంత శ్రీరామ్ అన్నారు.

## ఇక నుండి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్

**గరీబీపేట కేంద్రంగా త్వరలో విమానాశ్రయం**

**సర్వే కోసం నిధులు విడుదల చేసిన ప్రభుత్వం**

**ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన కూనంనేని**

**హైదరాబాద్ జనవరి 5(నిఘా న్యూస్)** కొత్తగూడెం టౌన్, పాల్వంచ పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని కొన్ని గ్రామాలను కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడటంతో అందుకు కృషి చేసిన కొత్తగుడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఆదివారం హుటాహుటిన హైద్రాబాద్ వెళ్లిన కూనంనేని మంత్రులతో వరుస భేటీ అయ్యారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలుసుకొని పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతం అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు వల్లే సాధ్యమని గుర్తించి ఏడాదికాలంగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఒప్పించి కార్పొరేషన్ సాధించడం జరిగిందని, ఇది కొత్తగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర,జిల్లా స్థాయి అధికారులకు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు.

### నియోజకవర్గంలో త్వరలో విమానాశ్రయం

గరీబీపేట కేంద్రంగా త్వరలో విమానాశ్రయం ఏర్పాటుకు జరగబోతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు.విమానాశ్రయం స్థలం సర్వే చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ అథారిటీకి రూ.38 లక్షలు మంజూరు చేసిందని కూనంనేని తెలిపారు.ఎయిర్పోర్ట్ ఏర్పాటుపై ప్రేత్యక దృష్టి సారించి ఆనతికాలం ఎయిర్పోర్ట్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో వెనుకడుగువేసేది లేదన్నారు,అనునిత్యం శ్రమించి ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు.

## రాహుల్ జీ హామీని ఖాతరు చేయని రేవంత్ రెడ్డి

**రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు బిఆర్ఎస్ పిలుపు**

**రైతాంగాన్ని నిలువునా మోసం చేసిన కాంగ్రెస్**

**భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**

**హైదరాబాద్ జనవరి 5 (నిఘా న్యూస్)** కాంగ్రెస్ తెలంగాణ రైతులను నిలువునా మోసం చేసిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. రైతాంగం ఆ పార్టీని ఎప్పటికీ క్షమించదన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ తప్పుడు హామీలిచ్చిందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధువుగా ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి రాబందుగా చరిత్రలో మిగిలిపోతారని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఆనాడు రైతుబంధు కింద రూ.10వేలు ఇస్తే బిచ్చం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది ఏంటి తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే వెంటనే వస్తానని రాహుల్‌గాంధీ అన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉన్నారు. రాహుల్ ఎక్కడున్నారు. దేశంలోనే ధనిక రాష్ట్రం తెలంగాణ అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ అన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్రం అప్పులపాలైందని ప్రచారం చేస్తున్నారు. బాగోలేనిది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాదు, మీ మానసిక పరిస్థితి. సరిదిద్దాల్సిన స్థానంలో కూర్చొని రాష్ట్రం గురించి తక్కువగా మాట్లాడతారా, వందరోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మోసం చేశారు. రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని సీఎం చెప్పారు. 'ఇది నామాట కాదు. సోనియాగాంధీ మాట' అని అనాడు చెప్పారు. రైతు భరోసా గురించి రేవంత్‌రెడ్డి చెప్తే నమ్మడం లేదని వరంగల్ డిక్లరేషన్ పేరుతో రాహుల్ గాంధీతో చెప్పించారు. ఇది డిక్లరేషన్ కాదు, రైతులకు ఇచ్చిన గ్యారెంటీ అని రైతు భరోసా గురించి ఆనాడు రాహుల్ చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది రేవంత్‌రెడ్డి. హైడ్రా, మూసీ పేరుతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు అంటే పెట్టుబడులు పెట్టడానికి, అప్పులు ఇవ్వడానికి ఎవరు ముందుకొస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. రైతాంగానికి సంఘీభావంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని భారాస శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు సాఫ్ట్‌వేర్ సంస్థలు

మొదటి పేజీ తరువాయి...

సాధించడం సంతోషంగా ఉందని శ్రీధర్ బాబు తెలిపారు. ప్రభుత్వ పరంగా సంస్థ విస్తరణకు తమ వంతు సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తాము ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నైపుణ్యం ఉన్న మానవ వనరులను పరిశ్రమకు అందిస్తుందని ఆయన వెల్లడించారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు సాఫ్ట్ వేర్ సంస్థలు విస్తరించాలని కోరుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. స్టార్ట్ అప్ కంపెనీలు, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రాలు, డేటా సెంటర్లు పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్నందున యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేసారు. తాము నెలకొల్పే ఏఐ సిటీ అభివృద్ధిలో 'డేటా ఎకానమీ' భాగస్వామి కావాలని ఆయన కోరారు. వచ్చే ఏడాది చివరి నాటికి హైదరాబాద్ కేంద్రంలో మరో 500 మంది కొత్త ఉద్యోగులను నియమిస్తామని 'డేటా ఎకానమీ' ప్రతినిధులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రవి కోపురి, జవహర్, రోషన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు రమణి జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి రమణి తదితరులు పాల్గొన్నారు.

*-కుత్బుల్లాపూర్, జనవరి 5 (నిఘా న్యూస్):*

## బోత్సకు టెక్కలి నేతల ఘన స్వాగతం



**శ్రీకాకుళం, జనవరి 5 (నిఘా న్యూస్):** వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు,రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణకు వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జ్ పేరాడ తిలక్ తోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం టెక్కలిలో జరిగే ఒక కార్యక్రమానికి హాజరవుతున్న బొత్సకు కోటబొమ్మాలి వద్ద స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నందిగాం, కోటబొమ్మాలి ఎంపీపీలు, సంతబొమ్మాలి,కోటబొమ్మాలి జడ్పిటిసి సభ్యులు తోపాటు నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.


## యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

### జ్యూస్ పాయింట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్ నగర్, జనవరి 5 (నిఘా న్యూస్):** శరీర దారుడ్యానికి, మానవ ఆరోగ్య సంరక్షణకు, శరీర సమతుల్యతను పాటించడానికి పండ్లు, పండ్ల రసాలు ఎంతో ఉపయోగపడతాయని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలో నూతనంగా ప్రారంభిస్తున్న జ్యూస్ వరల్డ్ అండ్ పార్లర్ షాప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ రెడ్డి పాల్గొన్నారు. నూతన వ్యాపారాన్ని ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని యాజమాన్యం సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి జ్యూస్ వరల్డ్ ను ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో జీవించాలని అప్పుడే ఆర్థిక అభివృద్ధి జరిగి యువత కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు.షాప్ యాజమాన్యం శివ,శ్రీను లకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యుగేందర్ బిఆర్ఎస్ నాయకులు దినేష్ సాగర్, శివచారి,సుధీర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## మన్నె సుబ్రహ్మణ్యంకు రేవంత్‌రెడ్డి నివాళులు



**చర్లపల్లి, జనవరి 5 (నిఘా న్యూస్):** ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకుడు ఇటీవల కాలం చేసిన మన్నె సుబ్రహ్మణ్యంకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి నివాళి అర్పించారు. మన్నె సుబ్రహ్మణ్యం పెద్ద కర్మ ఆదివారం ఉప్పల్ నియోజకవర్గంలోని చర్లపల్లిలో జరిగింది.పెద్ద కర్మకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై మన్నె సుబ్రహ్మణ్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మన్నె సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రాంమోహన్ మాజీ ఏమ్మెల్యే సుదీర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి మేడ్చెల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ కందికంటి అశోక్ గౌడ్ చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మందముల పరమేశ్వర్ రెడ్డి, సీత రామ్ రెడ్డి టి జి కే మూర్తి, పావని, ఆకారపు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటబొమ్మాళి సీసీసీ స్టోర్స్ అధ్యక్షులుగా అప్పల నర్సయ్య



**శ్రీకాకుళం, జనవరి 5 (నిఘా న్యూస్):** టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు కోటబొమ్మాలి కన్స్యూమర్ కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్ (సీసీసి స్టోర్స్) ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికల్లో అధ్యక్షులు కోరాడ అప్పలసయన్న,ఉపాధ్యక్షులు లొట్టి రామారావు, డైరెక్టర్లు మెంబర్లుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికల కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బోయిన రమేష్, పట్టణ అధ్యక్షులు కోరాడ గోవింద్,మాజీ ఉపసర్పంచ్ సకలభక్తుల సునీత రామకుమార్, స్కూల్ చైర్మన్ బోయిన వెంకటరమణ,కోరాడ చిన్నగోవింద్, సకలభక్తుల వైకుంఠం,కోరాడ ప్రతాప్, బొమ్మలి ప్రసాద్, అందవరపు కృష్ణారావు, చౌదర్ లక్షణ,తంగడు సునీల్ బోయిన ఈశ్వరరావు, రాజు తదితరులు పాల్గున్నారు.

# నేడు నల్లజర్ల మండల పిజిఆర్ఎస్ కు కలెక్టర్ రాక

### యధాతథంగా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలి: కలెక్టర్.పి.ప్రశాంతి



**కోరుకొండ, జనవరి 5 (నిఘా న్యూస్):** ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో భాగంగా తాను నల్లజర్ల మండలం ఎమ్ పి డి వో కార్యాలయం నుంచి హాజరు కానున్నట్లు, అదే సమయంలో జిల్లా స్థాయి అధికారులు సోమవారం యధావిధిగా కలక్టరేట్ నుంచే హాజరు కావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించాలన్నారు. డివిజన్ మండల స్థాయి అధికారులు ప్రధాన కేంద్రం నుంచి హాజరు కావాలని ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం వ్యయ ప్రయాసల కోర్చి ప్రజలు మండల కేంద్రంలో పరిష్కారం అయ్యే వాటి పరిష్కారం కోసం జిల్లా కలక్టరేట్ కు రావడం జరుగుతోందని, అదే సమయంలో మండల కేంద్రంలో తక్కువ అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ఈక్రమంలో తొలిసారిగా నల్లజర్ల మండలం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులు ఆయా ప్రధాన కేంద్రం నుంచి ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తారని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఇతర జిల్లా అధికారులు సోమవారం వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ, మునిసిపల్, మండల స్థాయి ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో ఫిర్యాదులు అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు. మండల స్థాయి అధికారులు అందరూ మండల ప్రధాన కేంద్రంలో ఒకే చోట హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు. ఇకపై ప్రజలు వారి సమస్యలను స్థానికంగా ఉండే అధికారుల సమక్షంలో పరిష్కారం కోసం సంప్రదించాలని కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

# అగ్ని ప్రమాదంతో సర్వస్వం కోల్పోయిన రైతు

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్



**శ్రీకాకుళం, జనవరి 5 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం కణితివూరు గ్రామానికి చెందిన గిన్నె మల్లేశ్వరరావుకి తీవ్ర అన్యాయం జరిగింది. వివరాల్లోకి వెళితే కణితిఊరు గ్రామానికి చెందిన గిన్నె మల్లేశ్వరరావు ఒక సన్నకారు రైతు.ఆరుగాలం కష్టించి,అధిక వడ్డీలకు అప్పులు వాడి మధూపులెట్టి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో సుమారుగా 2 ఎకరాలు పంట నూరుపు మిషన్ పెట్టీ ధాన్యం దిగుబడి కోసం ఒక దగ్గర కుప్పలుగా పెట్టుకుంటే, కొంతమంది తెలియని దుండగులు శనివారం రాత్రి సమయంలో నిప్పు అంటించారు. కళ్ల ముందు చేతికి వచ్చిన పంట బూడిద అవ్వటం చూసిన రైతు దుఃఖంతో విలవిలాడిపోయారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతులు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.శత్రువు కూడా తలపెట్టలేని ఈ నీచపు చర్యకు ఒడి గట్టుకున్న దుండగులను శిక్షించాలని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ చర్యపైన విచారణ జరిపి దుండగులను వెంటనే శిక్షించాలని,రైతుకి అండగా ఉండాలని,ప్రభుత్వం నుండి రైతుకి నష్టపరిహారం ఇప్పించవలసిందిగా నీటి సంఘం అధ్యకులు కవిటి విశ్వనాథం కి,గ్రామ నాయకులకు విన్నపం తెలియచేశారు.నీటి సంఘం అధ్యక్షులు కవిటి విశ్వనాథం ఈ ఘటనను మండల తహసీల్దార్,అధికార యంత్రాంగం దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఈ ఘటన పైన విచారణ జరిపి దుండగులును పట్టుకొని శిక్షిస్తామని,రైతుకి తగిన విధంగా న్యాయం జరిపిస్థామని చెప్పటం జరిగింది.గ్రామ నాయకులు అధికారులు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.అగ్ని ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన బాధిత రైతు మల్లేశ్వరరావుకు వైఎస్ఆర్సీపీ టెక్కలి ఇంచార్జీ పేరాడ తిలక్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ స్థలంలో ఇసుక వ్యాపారం

### ప్రతి నెలా అధికారులకు మామూళ్లు..?




**అంబర్ పేట, జనవరి 5 (నిఘా న్యూస్):** అంబర్ పేట బతుకమ్మ కుంటలోని శ్రీ రమణ కేంద్రం ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలంలో ఇసుక, ఇటుక వ్యాపారం యదేచ్ఛగా కొనసాగుతున్న జిహెచ్ఎంసి యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదనే ఆరోపణలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి. పెట్రోల్ పంపు నుంచి బతుకమ్మ కుంటకు వెళ్లే దారిలో కొందరు ఇసుక, ఇటుక వ్యాపారం చేస్తున్నారు. ఇక్కడ రోడ్డుపై ఇటుకలను, ఇసుకను, కంకరను డంప్ చేసి విక్రయిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇక్కడ ఇటుక ఇసుక వ్యాపారం కొనసాగుతూ ఉండడంతో, ఆటో ట్రాలీల అక్రమ పార్కింగ్ కారణంగా రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వారంటున్నారు. సామాన్యుడు ఇల్లు కట్టుకుందామని కొద్దిగా ఇసుక తీసుకువచ్చి ఇంటి ముందు వేస్తే ఫైన్ లు వేసే జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు, సిబ్బంది ఇక్కడ దర్జాగా రోడ్డును కబ్జా చేసి ఇసుక వ్యాపారాన్ని కొనసాగిస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం ఉండడం లేదని వారు అంటున్నారు. ఇసుక ఇటుక వ్యాపారుల నుంచి జిహెచ్ఎంసి ఎన్ఫోర్స్ మెంట్ సిబ్బందికి ప్రతినెల మామూళ్లు అందడం వల్లనే, వారు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు పేర్కొంటున్నారు. అదేవిధంగా రోడ్డు ను ఆక్రమించుకుని ఆటో ట్రాలీలను పార్కింగ్ చేస్తూ, ఇక్కడ ఇసుక ఇటుక వ్యాపారం చేస్తున్న స్థానిక అంబర్ పేట ట్రాఫిక్ పోలీసులు సైతం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా కొండబాబు ప్రమాణ స్వీకారం



**జగ్గంపేట, జనవరి 5 (నిఘా న్యూస్):** ఆర్యవైశ్య కళ్యాణమండపం నుండి విజయవాడలో ఆదివారం రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) జగ్గంపేటకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, శ్రేయోభిలాషులు కలిసి బయలుదేరి వెళ్లారు. ముందుగా పొట్టి శ్రీరాములు, మహాత్మ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య కులంలో అనేకమంది పేదవారు కూడా ఉన్నారని వారిని గుర్తించి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దారా శ్రీనివాస్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిత్రపు బాబు, బొండ వీర సత్య, కొత్త శ్రీరామకృష్ణ, కొత్త వీర్రాజు, వి శ్రీరామ మూర్తి, వి.నమశ్శివాయ, బొండాడ రాజేష్, పులవర్తి శంకర్, ముమ్మిడివరపు లలిత్ బాబు, బొండాడ రాంపండు, మతంశెట్టి సాయిబాబా, వి. సత్యనారాయణ, గోగుల సురేష్, కంచర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# రావిర్యాలలో ఉచిత వైద్య శిబిరం




**మహేశ్వరం, జనవరి 5 (నిఘా న్యూస్):** మహేశ్వరం మండలం రావిరాల గ్రామంలో కొండేటి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చారు. గర్భిణీ స్త్రీలు, సంతాన లేమితో బాదపడతున్న దంపతులు, మహిళలు డా.సౌమ్యశ్రీని సంప్రదించారు. బి.పి,షుగర్, థైరాయిడ్ ఇతర దీర్ఘకాలిక సమస్యలతో బాదపడుతున్న వారు. డా.ప్రమోద్ కుమార్ ను సంప్రదించారు. పలురకాల పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా వైద్యుడు ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం గర్భిణీ స్త్రీలకు, సంతానలేమితో బాధపడుతున్న వారికి ఉచిత ఓ.పి.సౌకర్యం కలదన్నారు. హస్పిటల్ లో ప్రతి సోమవారం బి.పి, షుగర్, థైరాయిడ్, కు ఉచిత ఓ పి సౌకర్యం కలదన్నారు . అన్ని రకాల వైద్య పరీక్షలపై 10 శాతం డిస్కౌంట్ సదుపాయం ఉంటుందన్నారు. వైద్య సదుపాయం అవసరం ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరానికి మేనేజింగ్ డైరెక్టర్ కొండేటి మల్లయ్య కౌన్సిలర్లు శివకుమార్ యాదగిరి రెడ్డి జయరాజ్ మానిక, మధు యూత్ లీడర్ పద్మారావు పాల్గొన్నారు.

## మంగాపురం కాలనీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**మౌలాలి, జనవరి 5 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ సాయిబాబా దేవాలయంలో బాబా దర్శనం చేసుకుని, కాలనీ సంక్షేమ సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, సెక్రటరీ రవిందర్ రెడ్డి, శివపాములు, సోములు, శ్రీనివాస్ గౌడ్, రామ్మోహన్ చార్లు, వెంకటరెడ్డి, నాగేశ్వర శర్మ, కిరణ్ కుమార్, శ్రీనివాస్, వేణు గోపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి, పురుషోత్తం, కనకయ్య, వాసు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ అటెండర్ కుటుంబానికి విద్యార్థుల సాయం



**ఉప్పల్, జనవరి 5 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రాథమిక పాఠశాలలో గతకొన్నేళ్ళుగా తాత్కాలిక అటెండేర్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన రాములు కుటుంబానికి ఉప్పల్ జిల్లా పరిషత్ హై స్కూల్ 1993-94 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు. మానవతా దృక్పధం తో స్పందించి ఆదివారం రాములు కుటుంబానికి రు.26 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో 1993-94 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**చిలుకా నగర్, జనవరి 5 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని శ్రీనగర్ కాలనీలో సుమారు 54 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను కార్పొరేటర్ గీత ఆదివారం మున్సిపల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అధికారులు సీసీ రోడ్డు పనులను పర్యవేక్షణ చేయాలని నాణ్యత ప్రమాణాలు కాంట్రాక్టర్ పాటించే విధంగా పర్యవేక్షణ ఉండాలని, నాణ్యత పాటించని కాంట్రాక్టర్లపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అనంతరం కాలనీ వాసులు కార్పొరేటర్‌కి ఎన్నో సంవత్సరాల నుంచి కలగా మిగిలిపోయిన సిసి రోడ్లు వేయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏ.ఈ.వినీత్ రావ్, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కోకొండ జగన్, రామాంజనేయులు, శ్యామ్, నాగరాజు, శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు కొండయ్య సభ్యులు, శ్రీహరి రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఐలయ్య, మనోహర్రావు, అంజయ్య, సత్యనారాయణ, నాగేశ్వర శర్మ, ఉపేందర్, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి ఒకటిన శ్రీ మార్కండేయ జయంతి

### బీరప్ప గడ్డ పద్మశాలి సంఘం సమావేశంలో తీర్మానం



**ఉప్పల్, జనవరి 5 (నిఘా న్యూస్):** బీరప్పగడ్డ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆదివారం ఈస్ట్ కళ్యాణ్ పురి కమ్యూనిటీ హాల్ లో సమావేశం జరిగింది. నూతన పద్మశాలి కమిటీ, యువజన కమిటీ మహిళా కమిటీ లను వేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఉప్పల్ ప్రాంతంలో పద్మశాలి లకు వైకుంఠధామం స్మశాన వాటికీ లేదని,స్మశాన వాటిక సాధనకు కృషి చేయాలని, ఫిబ్రవరి 1న శ్రీ మార్కొండేయ జయంతిని రెండు వేల మందితో నిర్వహించాలని తీర్మానించారు. ఈ సమావేశానికి సుమారు 150 మంది సంఘం సభ్యులు హాజరయ్యారు. పద్మశాలి కులస్తులు రాజకీయంగా ఎదగాలని అందుకు అవసరమైన కార్యచరణ చేపట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమములో సామల నాగరాజు, గుజ్జరి సత్యనారాయణ, రాచకొండ శివ కుమార్, సామల బాలకృష్ణ, తలకొక్కుల లక్ష్మీనారాయణ, కర్రె మల్లేష్, అడేపు మధు ,గుల్లపల్లి నాగరాజు, సామల కృష్ణ, యెన్నం రాజేందర్, మహేశుని రవీందర్, క్యాతం శ్రీనివాస్, తమ్మల శ్రీను, హరీష్, మహేష్, తమ్మల చంద్రిక, అనుగుల రేణుక పద్మశాలి కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# అధికారులు గరిష్ట శిక్షా రేటును సాధించడమే లక్ష్యం

- ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి రివార్డులు,
- ప్రశంసలు లిరాచకొండ సిపి సుదీర్ బాబు



**మల్కాజిగిరి, జనవరి 5 (నిఘా న్యూస్):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఇటీవల నమోదైన కొన్ని కేసులలో సత్వరమే స్పందించి నేరస్తులను పట్టుకొని బాధితులకు న్యాయం చేసిన పోలీసు అధికారులు సిబ్బందిని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నేరేడ్మెట్ లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ నేర పరిశోధన దర్యాప్తులో పాల్గొనే అన్ని స్థాయిల సిబ్బంది అధికారులు నేరస్తులకు శిక్ష పడే ఏకైక లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. సామాన్య ప్రజల పట్ల నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచి పెట్టకూడదని, నేరం ఎవరు చేసినా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి చట్ట ప్రకారం శిక్షలు పడేలా పనిచేయాలని పేర్కొన్నారు. నేరస్తులకు శిక్షా రేటును పెంచే లక్ష్యంతో రాచకొండ కమీషనరేట్ పరిధిలో కేసుల దర్యాప్తు సమయంలో పాటించవలసిన విధానాలు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుపుతూ ఎస్ఓపి చెక్ లిస్ట్ లను అనుసరిస్తూ అందరూ సమన్వయంతో పనిచేస్తే నేరస్తులకు తగిన శిక్ష పడుతుందన్నారు. అదే విధంగా పోలీసులు, ప్రాసిక్యూటర్స్ కలసి కేసుకు సంబంధించిన విషయాలను చర్చించి నేరస్తులకు తగిన శిక్ష పడే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గరిష్ట శిక్షా రేటుతో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు రాచకొండ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ లను కోర్టు డ్యూటీ ఆఫీసర్ల కృషిని అభినందించారు. అధికారులు సిబ్బందికి కమిషనర్ అభినందన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక పోక్సో కేసులో అభం శుభం తెలియని మైనర్ బాలిక అయిన కన్న కూతురిపైనే లైంగిక దాడికి పాల్పడిన తండ్రికి జీవిత ఖైదు శిక్ష పడేలా ఉత్తమ రీతిలో నిష్పాక్షిక విచారణ సాగించిన కేసు విచారణాధికారి ఏసిపి శ్రీధర్ రెడ్డిని, రాచకొండ పరిధిలో నమోదైన కేసులలో అత్యుత్తమ రీతిలో వాదనలు వినిపిస్తూ నేరస్తులకు తగిన రీతిలో గరిష్ట శిక్ష పడేలా కృషి చేస్తున్న అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీతను సిపి ప్రత్యేకంగా అభినందించారు. కేసుల వివరాలు పరిశీలిస్తే నేరేడ్మెట్ పరిధిలో నమోదైన ఒక కేసులో ఒక వ్యక్తి రాత్రిపూట తాళం వేసిన ఒక ఇంట్లో అక్రమంగా చొరబడి బీరువాను పగలగొట్టి దొంగతనం చేయడానికి ప్రయత్నించగా ఆ శబ్దానికి పక్కింట్లో ఉన్నవాళ్లు అప్రమత్తమై తక్షణమే డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించారు. నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పెట్రో కార్ సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ కేసులో డయల్ 100 సిబ్బంది సత్వరమే స్పందించడం వల్ల దొంగతనం నివారించబడి ఎటువంటి ఆస్తి నష్టం జరగలేదు. కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మరో కేసులో ఒక మైనింగ్ క్వారీ నుండి దాదాపు పదివేల రూపాయలు విలువైన మోటార్ వైర్లను దొంగిలించి తీసుకు వెళుతున్న నేరస్తులను పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది అనుమానంతో వెంబడించి వారిని అడ్డగించి విచారించగా దొంగతనం చేసినట్టు నిర్ధారణ కాగా తక్షణమే వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. మేడిపల్లి స్టేషన్ పరిధిలో నమోదైన ఒక చైన్ స్నాచింగ్ కేసులో ఏసిపి, స్టేషన్ హౌస్ అధికారి స్టేషన్ క్రైమ్ టీమ్ అధికారులు సంఘటన జరిగిన స్థలాన్ని స్వయంగా సందర్శించి రాచకొండ ఐటి సెల్ సిబ్బంది సహాయంతో సమీపంలోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించి అనుమానితుడి బైక్ నెంబర్ ద్వారా కేవలం 24 గంటల్లోనే నేరస్థుడిని పట్టుకొని కేసును చేదించడం జరిగింది. ఈ కేసుల్లో సత్వరమే స్పందించి నేరస్తులను అతి తక్కువ సమయంలోనే పట్టుకున్న అధికారులు సిబ్బందిని కమిషనర్ అభినందించి ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఏసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఏసిపి సి.సి.ఆర్.బి రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గీతానగర్ పార్కులో మోడ్రన్ జిమ్

### ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని కలిసిన విజ్ఞప్తి చేసిన కాలనీ నేతలు



**మల్కాజిగిరి, జనవరి 5 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్, గీతా నగర్ కాలని వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు మాలోతు శంకర్ సభ్యులతో కలిసి అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీ రోడ్లు గుంతల మాయమై ప్రమాదకరంగా మారాయని వాటి మరమ్మత్తు చేయించాలని కోరారు. కాలనీలో మోడ్రన్ జిమ్ కోసం బల్దియా అధికారులకు వినతి పత్రం ఇచ్చామని, అది మంజూరు చేయించాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. డిఈ మహేష్, మౌలాలి ఏఈ మధురిమలతో మాట్లాడారు. రోడ్లపై గుంతలను వెంటనే పూడ్చాలని ఆదేశాలు చేసారు. మోడ్రన్ జిమ్ ప్రతి పాదనను త్వరగా మంజూరు చేయించాలని అధికారులను కోరారు.

## వీరాంజనేయ స్వామి దేవాలయంలో గణపతి హెూమం



**అంబర్ పేట, జనవరి 5 (నిఘాన్యూస్):** గోల్నాక వెజిటేబుల్ మార్కెట్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం గణపతి హెూమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. సిలుముల ఆనంద్, పద్మావతి దంపతులు, రామచందర్, సంధ్య దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పురోహితుడు భాస్కర్ హెూమాధి కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజాది కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అభ్యుదయ రైతు దంపతులకు మంత్రి సన్మానం



**శ్రీకాకుళం, జనవరి 5 (నిఘా న్యూస్):** గుంటూరు జిల్లా వడ్లమూడి గ్రామం విజ్ఞాన్ వ్యవసాయ యూనివర్సిటీలో అభ్యుదయ రైతులకు సన్మానం చేశారు. శ్రీకాకుళం జిల్లా నుండి తంగి విజయ, రమణమూర్తి దంపతులకు మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, విజ్ఞాన్ వ్యవసాయ యూనివర్సిటీ చైర్మన్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు, పార్లమెంట్ సభ్యులు గుంటూరు వారి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సేంద్రీయ వ్యవసాయ అధికారులు జిల్లా తరపున మమ్మల్ని గుర్తించి సన్మానం చేసినందుకు జిల్లా అధికారులకు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడుకి, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి మమ్మల్ని ఎంతగా ప్రోత్సహించిన కింజరాపు కుటుంబ సభ్యులకు రమణమూర్తి,విజయ దంపతులు హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు.

## కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సిపి



**కుషాయిగూడ, జనవరి 5 (నిఘా న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు కుషాయిగూడ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లో పలు విభాగాలను సమీక్షించిన ఆయన, కేసుల దర్యాప్తు పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసుల పనితీరును పర్యవేక్షించిన సీపీ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బందికి లభిస్తున్న సౌకర్యాలపై కూడా సమీక్షించారు. పోలీస్ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతారాధితను పెంపొందించడానికి ఇటువంటి ఆకస్మిక తనిఖీలు చాలా కీలకమని సీపీ సుధీర్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన అభిప్రాయపడ్డారు.



బాగ్ అంబర్ పేట్ గురువాయూర్ శ్రీ కృష్ణ మందిరంలో ఆదివారం ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప దర్శనానికి బయలుదేరిన బిజెపి సీనియర్ నాయకుడు అచ్చిని మహేష్.

-అంబర్ పేట, జనవరి 5 (నిఘా న్యూస్):

# పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా



**హైదరాబాద్, జనవరి 5 (నిఘా న్యూస్):** ఆసుపత్రికి సందర్శించిన నిరుపేద ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహించడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా వెల్లడించారు. నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో అటు ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చిన వారమవుతామని, ఇటు వైద్య వృత్తికి న్యాయం చేసిన వారమవుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా బాధ్యత గల డాక్టర్లు గా, వైద్య సిబ్బంది గా సమాజంలో గుర్తింపు లభిస్తుందని తెలియజేశారు. నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు అధికంగా నిరుపేద ప్రజలే సందర్శిస్తారని, నిరుపేద ప్రజలకు ఆరోగ్యం విషయంలో ఒకటికి రెండుసార్లు అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. తనతోపాటు, డాక్టర్లు, వైద్య సిబ్బంది సైతం రోగులకు ఆప్యాయతతో పలకరించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. నాంపల్లి సామాజిక ఆసుపత్రి వంద పడకల స్థాయి కలిగిన ఆసుపత్రి అని వెల్లడించారు. ప్రసూతి విభాగం, చిన్నపిల్లలకు వైద్యం అందించు విభాగం, డయాలసిస్ విభాగం, చర్మ వైద్య విభాగం, దంత వైద్య విభాగం, కంటి వైద్య విభాగం, మానసిక వైద్య విభాగం, ఫిజియోథెరపీ, తదితర వైద్య విభాగాలలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. సంబంధిత వ్యాధి లక్షణాలు కలిగిన ప్రజలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, పరీక్షల ఫలితాల ఆధారంగా సంబంధిత వైద్య నిపుణులు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. రోజుకు ఓ.పి విభాగానికి 800 మంది ప్రజలు సందర్శిస్తున్నారని తెలిపారు. ప్రసూతి వైద్య విభాగంలో ప్రసూతి వైద్య నిపుణులు లక్ష్యానికి మించి ప్రసవాలు చేయడం సంతోషకరమైన విషయమని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. సమిష్టి కృషితోనే లక్ష్యాలను సాధించడం సులభతరం అవుతుందని స్పష్టంగా వివరించారు.

# అయ్యప్ప దీక్షతో ఆరోగ్య ప్రయోజ నాలు

### బాగ్ అంబర్ పేట్ డివిజన్ కార్పొరేటర్ పద్మ



**అంబర్ పేట, జనవరి 5 (నిఘా న్యూస్):** అయ్యప్ప దీక్షతో ఆధ్యాత్మికతతో పాటు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని బాగ్ అంబర్ పేట్ డివిజన్ కార్పొరేటర్ పద్మ అన్నారు. 41 రోజులపాటు అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకున్న జిహెచ్ఎంసి వర్కింగ్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ స్వామి, బాలకృష్ణ గౌడ్ స్వామి, గౌతమ్ స్వాములు ఆదివారం బాగ్ అంబర్ పేట్ గురువయ్యర్ శ్రీ కృష్ణ మందిర్ లో ఇరుముడి కట్టుకొని శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో పాటు అయ్యప్ప దీక్ష ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రోహిత్ నందరాజ్ గౌడ్, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న జాతరలో వజ్రేష్ యాదవ్ పూజలు



**మేడ్చల్, జనవరి 5 (నిఘా న్యూస్):** కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మల్లన్న స్వామి అని టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ మండలం గిర్మాపూర్ లో ఆదివారం జరిగిన శ్రీశ్రీశ్రీ గుట్టల మల్లికార్జున స్వామి జాతర కళ్యాణ మహెూత్సవంలో ఆలయ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులంతా ఏక తాటిపై ఉంటూ ఐకమత్యంతో మల్లన్న జాతర నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ లావణ్య హనుమంత్ రెడ్డి, గిర్మాపూర్ మాజీ ఉప సర్పంచ్ బొక్క రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ ముక్కెర ఆనంద్, ఆలయ కమిటీ అధ్యక్షులు వంగేటి పద్మా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఊదండపురం సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శంకర్, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, జనవరి 5 (నిఘా న్యూస్):** ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు. మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు జనవరి 31 వరకు పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.

# డ్రగ్స్ వ్యాపారం చేసినోళ్లకు ఉరిశిక్ష వేయాలి

- సినీ నటుడు సుమన్ సంచలన వాఖ్యలు
- కరాటే ఛాంపియన్షిప్ కార్యక్రమంలో పాల్గొన్న సుమన్



**షాద్ నగర్, జనవరి 5 (నిఘా న్యూస్):** డ్రక్స్ తో వ్యాపారం చేస్తూ యువతను పక్కమార్గం పట్టించి వారి జీవితాలను నాశనం చేయడమే కాకుండా దేశ భవిష్యత్తును దెబ్బతీస్తున్న వ్యక్తులను ఉరితీయాలని టాలీవుడ్ సినీ నటుడు సుమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో దివంగత మల్లేష్ యాదవ్ పేరు మీద ఆయన కుమారుడు సాయినాథ్ యాదవ్, ఉపేశ్ యాదవ్ లు నిర్వహిస్తున్న కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాజధాని వేదికగా డ్రగ్స్ వ్యాపారం విపరీతంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు, విద్యార్థులు డ్రగ్స్ కి అలవాటు పడి తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం లివర్ పైన మాత్రమే ప్రభావం చూపుతుందని, డ్రగ్స్ మాత్రం మెదడు మీద ప్రభావం చూపి జీవితాన్ని నాశనం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ వాడకంతో సమాజంలో ఎంతో పరువు పోయే అంశంగా మారిందని, కుటుంబాలు చిన్న బిన్నం కావడమే కాకుండా ఆ కుటుంబంలో ఎవరైనా డ్రగ్స్ వాడితే ఆ కుటుంబానికి కూడా చెడ్డ పేరు వస్తుందని సుమన్ అన్నారు. డ్రగ్ మత్తులో కన్న తల్లిదండ్రులను స్నేహితులను చుట్టుపక్కల వారిని నిర్దాక్షిణ్యంగా చంపేస్తారని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సుమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం డ్రగ్స్ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించ వలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పిల్లల మీద ఎన్నో ఆశలు పెట్టుకునే తల్లిదండ్రులు డ్రగ్స్ కు బానిసలైన వారి అవస్థలు చూసి కుమిలి పోతున్నారని అన్నారు. డ్రగ్స్ అలవాటు అయిన యువకుడు ఇంట్లో ఉంటే వారి కుటుంబంలో ఉండే అక్కాచెల్లెళ్లకు కూడా వివాహం కాని పరిస్థితి నెలకొని ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ ను నియంత్రించే దిశగా అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తులో యువత డ్రగ్స్ కి బానిస కాకుండా చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్ వాడడం వల్ల తల్లిదండ్రులను విషాదంలో ముంచడం తప్ప యువతకు వేరే ప్రయోజనం ఏమీ ఉండదని, యువత కూడా ఈ విషయంలో చైతన్యవంతమై స్వచ్ఛందంగా డ్రగ్స్ నివారణకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విదేశాల్లో సింగపూర్ మలేషియాల్లో డ్రగ్స్ నిషేధమని అక్కడ అమ్మినా, కొన్నా మరణశిక్ష ఉంటుందని అందుకే అక్కడ డ్రగ్స్ ఉండదని మన వద్ద కూడా అలాగే శిక్షలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మహేందర్, టిఆర్ఎస్ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన డిసిసి



**నిజాంపేట్, జనవరి 5 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా దామరచెరువు గ్రామానికి చెందిన మంగలి సాయిలుకు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ 32 వేల రూపాయల చెక్కును డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు, డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడితే సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవాలి. అలాగే ఆరోగ్యశ్రీ పేదలకు ఎంతో ఉపయోగ పడుతుంది. ఐదు లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ పథకం పది లక్షలకు వరకు పెంపొందించింది. అదే విదంగా నా ప్రాంతాన్ని విద్యాపరంగా అందరికీ విద్య అందేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ పోగుల సంతోష్ పండుగు కిష్టయ్య సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మేడ్చల్, జనవరి 5 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం గిర్మాపూర్ గ్రామంలోని తన స్వంత నిధులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన ముదిరాజ్ సంఘం భవనం, రజక సంఘం భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పునరనిర్మాణం చేసిన దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తనకు ప్రజాసేవ చేయడమంటే ఎంతో ఇష్టమని అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మేడ్చల్ మండలంలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణాలు, డ్రైనేజీ పనులను పూర్తి చేసి అభివృద్ధి చేశామని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో పురాతన ఆలయాలను పునర్నిర్మాణం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, నాయకులు అకిటి నవీన్ రెడ్డి, రాజిరెడ్డి, జగన్ రెడ్డి, వీరభద్ర రెడ్డి, సద్ది సురేష్ రెడ్డి, తుడుం గణేష్, సందీప్ గౌడ్, నాగరాజు, గోపాల్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు, రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేట చౌరస్తాలో అంబేద్కర్ కాంస్య విగ్రహం

### విహెచ్ ను సన్మానించిన డా.బి.ఆర్ అంబేద్కర్ సంస్థ ప్రతినిధి బృందం



**అంబర్ పేట, జనవరి 5 (నిఘాన్యూస్):** అంబర్ పేట శ్రీరమణ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం స్థానంలో నిలువెత్తు అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని మాజీ ఎంపీ.వి.హనుమంత రావు ప్రకటించడం పట్ల బాగ్ అంబర్ పేట్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం అసోసియేషన్ ప్రతినిధులు వీహెచ్ ను కలిసి ఆయనను ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సుంకం కృష్ణ, కుంకుమ బలరాం, రావుల బాల్ రాజ్, కుంకుమ నరేందర్, కోటం అనిల్ కుమార్, నున్న శ్రీనివాస్, నిమ్మగడ్డ ధనరాజ్, ప్రేమ్ కుమార్, కిషన్ రావు, అశోక్ కుమార్, వెంకటేష్, ఆశిష్, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్ నైజం

### జల్పల్లి మునిసిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు షర్ఫుద్దీన్ హమీద్



**జల్పల్లి, జనవరి 5 (నిఘా న్యూస్):** రుణమాఫీ చేస్తారని నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్ నైజం అని మరోసారి రుజువు అయిందని జల్పల్లి మునిసిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్ అన్నారు. ఎన్నికలకు ముందు రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక కోతలు పెట్టి కొన్ని లక్షల మంది రైతులకు ఎగనామం పెట్టిందన్నారు. 16.65 లక్షల రైతులకు ఇప్పటికీ రుణమాఫీ కాలేదని చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయం ఎకరాకు 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఓట్లు దండుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు యూటర్న్ తీసుకొని నిధులు లేవనే సాకుతో 12 వేలకు కుదిచడం కాంగ్రెస్ ప్రభుత్వ దివాలా తనానికి నిదర్శనం అన్నారు. 2024 సంవత్సరానికి గాను రైతు భరోసాని వేయలేదని మండిపడ్డారు. రైతుల ఆత్మగౌరవంతో ఆటలాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న సర్పంచ్ ఎన్నికల్లో రైతులు ఘోరీ కట్టె రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

## కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నల్లకుంట, జనవరి 5 (నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరించారు. డివిజన్ కురుమ సంఘం అధ్యక్షుడు ఏ.శ్రవణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత, డాక్టర్ ఆవుల రామచందర్, పద్మ ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్, సిటీ యూత్ ప్రెసిడెంట్ రావుల సుధాకర్, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు అచ్చిని రమేష్, రమ్య, శిరీష, అనురాధ, హేమంత్ కుమార్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారం

### హాజరైన ఎమ్మెల్యేలు ఆర్యవైశ్య ప్రముఖులు





**బాలాపూర్, జనవరి 5 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం చంపాపేట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ ప్రారంభకులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, సభాధ్యక్షులు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశంగుప్తా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ దయానంద గుప్తా, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్త, రిటైర్డ్ డిజిపి గోపీనాథ్ రెడ్డి హాజరై నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అనగానే సేవా బావం గుర్తుకువస్తుందనీ కొనియాడారు. అన్నదానమంటే తెలువని రోజుల్లోనే ఆర్యవైశ్యులు అన్నదానం చేశారని, అన్నదానం కంటే విద్యా దానం గొప్పదని, ప్రభుత్వ పాఠశాలలకు కూడా ఆర్యవైశ్యులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యులకు సముచిత స్థానం కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులుగా గందె సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా కిరణ్ కుమార్ గుప్త, కోశాధికారిగా వనపర్తి బద్రీనాథ్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రభాకర్ గుప్తా, అదనపు ప్రధాన కార్యదర్శిగా తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా, మహిళ విభాగం అధ్యక్షురాలుగా దుద్దెల్ల రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా రాధిక, కోశాధికారిగా విజయలక్ష్మి, యువజన సంఘం అధ్యక్షులుగా రాహుల్ గుప్తా, వాసవి సేవాదళ్ అధ్యక్షులుగా బచ్చు మహేష్ గుప్తా, రాజకీయ కమిటీ అధ్యక్షులుగా కొత్త రవికుమార్ గుప్త, కోశాధికారిగా లకుమారపు వినీల్ కుమార్ గుప్తాలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ గణేష్ గుప్త, ఉప్పల శారద చింతల రవికుమార్ గుప్తా, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి కాచం సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీకి మంచినీరు కరెంటు ఏర్పాటు చేయాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేకల రాజ



**మధిర, జనవరి 5 (నిఘా న్యూస్):** మేకల వెంకటేశ్వర్లు కాలనీలో దశాబ్ద కాలం నుంచి ప్రజలు మంచినీరు,కరెంటు, అంతర్గత రహదారులు లేఖ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్,రెవెన్యూ విద్యుత్ శాఖ లను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేకల రాజా డిమాండ్ చేశారు.ఆదివారం మేకల వెంకటేశ్వర్లు కాలనీని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాజా సందర్శించారు. మేకల వెంకటేశ్వర్లు కాలనీలో పదేళ్ల నుంచి నివాస ముంటున్నామని మేకల వెంకటేశ్వర్లు పోరాట ఫలితంగా ప్రభుత్వం పట్టాలు మాత్రమే ఇచ్చిందని కరెంటు,అంతర్గత సిసి రోడ్లు,మంచినీటి సదుపాయాలు లేవని కాలనీవాసులు మేకల రాజా దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మేకల వెంకటేశ్వర్లు కాలనీకి కరెంటు,అంతర్గత సీసీ రోడ్లు మంచినీటి సదుపాయం కల్పించాలని అనేకమార్లు వివిధ స్థాయి అధికారులను కలిసి విన్నవించిన ప్రయోజనం లేదన్నారు. పేద ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అనునిత్యం చేసుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం మేకల వెంకటేశ్వర్లు కాలనీలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు అంతర్గత రహదారులు, కరెంటు నీటి సదుపాయం కల్పించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాల ఆంజనేయులు,రమేష్ సీతమ్మ, కళ్యాణి,షేక్ బాజీ, రాధమ్మ, మరియమ్మ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ డెడ్ ఐన కానిస్టేబుల్ పెద్దోళ్ల ప్రశాంత్ రెడ్డి

- అవయవ దానానికి సహకరించిన కుటుంబ సభ్యులు
- అవయవదానం గొప్ప విషయం: సీపీ సుధీర్ బాబు



**ఉప్పల్, జనవరి 5 (నిఘా న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కందుకూరు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మరణించిన పెద్దోళ్ల ప్రశాంత్ రెడ్డి శరీర అవయవాలను కుటుంబ సభ్యులు మానవతా దృక్పథంతో దానం చేశారు. తమ కుటుంబ సభ్యుడు ఇక లేరని బాధలో ఉన్నప్పటికీ ఆపదలో ఉన్న ఇతర ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చారు. డిసెంబర్ 28 వ తేదీన డ్యూటీ ముగించుకొని ఉప్పల్ లోని విజయపురి కాలనీ తన ఇంటికి ఇంటికి తిరిగి వస్తుండగా రాత్రి పది గంటలకు గుర్తు తెలియని వాహనం ఢీకొనగా తలకు బలమైన గాయాలు తగిలి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే చికిత్స నిమిత్తం మలక్ పేట యశోద ఆసుపత్రి తీసుకెళ్ళగా చికిత్స పొందుచూ శనివారం మరణించారు. ప్రశాంత్ రెడ్డి అవయవాలను తండ్రి రిటైర్డ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ నాగిరెడ్డి, భార్య సౌమ్య జీవన్ దాన్ కు కిడ్నీలు, కాలేయం అప్పగించారు. తమ బిడ్డ ప్రాణం పోయిన బాధను తమ గుండెల్లో దాచుకుని కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు రావడాన్ని రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు అభినందించారు. మృతుని కుటుంబాన్ని శాఖాపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఆర్గాన్ డొనేషన్ చేసిన వారు భౌతికంగా మరణించినప్పటికి జీవించి ఉన్నట్లేనని, అవయవదానం ద్వారా మరొక మనిషికి ప్రాణం పోయడం ఎంతో గొప్ప విషయం అని కమిషనర్ పేర్కొన్నారు. ఉప్పల్ లో ఆదివారం జరిగిన కానిస్టేబుల్ ప్రశాంత్ రెడ్డి అంత్యక్రియల ఖర్చులకు కమిషనర్ 90 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీ తరపున మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత రెడ్డి హాజరై ప్రశాంత్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఇన్స్పెక్టర్ సీతారాం, రాచకొండ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్ భద్రారెడ్డి, రాచకొండ కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ సువర్ణ, బ్యాచ్ మెట్స్ తదితరులు పాల్గొన్నారు.

## జై కేసారం సమస్యలు పరిష్కరించాలని సిపిఎం దీక్షలు



**చౌటుప్పల్, జనవరి 5 (నిఘా న్యూస్):** స్థానిక సంస్థలకు నిధులు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి మహమ్మద్ జహంగీర్ అన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో రెండు రోజుల నిరాహార దీక్షలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గ్రామ పంచాయతీలో నిధులు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడ్డదని అన్నారు. గ్రామాలు సమస్యలు నిలయాలుగా మారాయని అన్నారు. సిపిఎం బృందం గ్రామాల సర్వేలో అనేక సమస్యలు వెలికి తీశామని అన్నారు. ఈ సర్వేలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి జై కేసారం గ్రామ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. గ్రామీణ స్థాయిలో కూడా ప్రభుత్వ విద్యా వైద్యానికి ప్రాతినిధ్యం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు,రాగిరు కిష్టయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ,గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చీరక అలివేలు పార్టీ గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, నాయకులు బోదాస్ వెంకటేష్, పల్లెశివకుమార్, మాడగొని మారయ్య, ఎడ్ల నరసింహ, కొండే శ్రీశైలం, ఆదిముల నందీశ్వర్, రాగిరి యాదయ్య, పాలమకుల రాకేష్, రుద్రగోని మధు, అన్నం రాముడు తదితరులు పాల్గొన్నారు.

## కందనెల్లి గ్రామంలో భగవద్గీత పారాయణం



### తాండూరు గీతా సత్సంగ్ సేవా సమితి సభ్యులు

**తాండూరు, జనవరి 5 (నిఘా న్యూస్):** పెద్దెముల్ మండల పరిధిలోని కందనెల్లి గ్రామంలోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో భగవద్గీత సంపూర్ణం పారాయణం వైభవంగా జరిగింది. తాండూరు గీత సత్సంగ్ సేవా సమితి అధ్యక్షులు నారాయణ, ప్రతినిధులు దేవాలయంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంట వరకు 18 అధ్యాయాలు భగవద్గీత శ్లోకాలు పఠనం చేశారు. అదేవిధంగా ఆంజనేయ స్వామికి, శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని దేవాలయ భక్తుల బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో కందనెల్లి గ్రామానికి చెందిన హనుమాన్ భజన భక్త బృందం, భవాని మాత భక్తుల బృందం, గ్రామ పెద్దలు, యువకులు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రద్ధగా భగవద్గీత పారాయణాన్ని విన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదాల కార్యక్రమం నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదాలను, అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా సత్సంగ్ సమితి అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ భగవద్గీత పారాయణంతో చిన్నారుల్లో భక్తి భావం పెరుగుతుందని, భక్తి భావం పెరగడం వలన చిన్నారులు, యువకులు సన్మార్గంలో ఉంటారని, తద్వారా జీవనం సాఫీగా కొనసాగుతుందని వివరించారు.


## మా కుల దైవం మల్లికార్జున స్వామి

### మల్లికార్జున స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్, జనవరి 5 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని గిర్మాపూర్ లో ఆదివారం జరిగిన శ్రీశ్రీశ్రీ గుట్టల మల్లికార్జున స్వామి జాతర కళ్యాణ మహోత్సవంలో మాజీమంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లారెడ్డిని ఆలయ నిర్వాహకులు శాలువతో సన్మానం చేశారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున స్వామి తమ కుల దైవమని, ఆ స్వామి కోసం ఏమి చేసినా తక్కువేనని అన్నారు. స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, నాయకులు జగన్ రెడ్డి, అకిటి నవీన్ రెడ్డి, రణదీప్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సద్ది సురేష్ రెడ్డి, రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వీరభద్రారెడ్డి, సందీప్ గౌడ్, నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్ లావణ్య హనుమంత్ రెడ్డి, తుడుం గణేష్, ఆలయ కమిటీ అధ్యక్షులు వంగేటి పద్మా రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన పీర్జాదిగూడ మేయర్



**మేడిపల్లి, జనవరి 5 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ నగరపాలక సంస్థలోని పలు డివిజన్లు 11,12,13, 22 వార్డ్ లలో మూడు కోట్ల 10 లక్షల నిధులతో డ్రైనేజీ, సిసి రోడ్లు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనలో అభివృద్ధి సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయని అన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీ పలు అభివృద్ధి నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు, డి.ఈ సాయినాథ్ గౌడ్, పలు డివిజన్ లో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ తైక్వాండోలో ఉప్పల్ విద్యార్థుల ప్రతిభ



**ఉప్పల్, జనవరి 5 (నిఘా న్యూస్):** జార?ండ్ రాజధాని రాంచీ ఖేల్గావ్ లోని హరివంశ్ తానా భగత్ ఇండోర్ స్టేడియంలో గత వారం జరిగిన భగవాన్ బిర్సా ముండా ట్రోఫీ ఓపెన్ నేషనల్ తైక్వాండో చాంపియన్ షిప్-2024లో తెలంగాణ చిన్నారులు ప్రతిభ కనబరిచారు. 12, 14 సంవత్సరాల కేటగిరీలో తెలంగాణ రాష్ట్రం నుంచి 13 మంది బాల బాలికలు పాల్గొన్నారు. అందులో ఉప్పల్ కు చెందిన అచీవర్స్ తైక్వాండో అకాడమీ తరపున పాల్గొన్న ఐదుగురిలో ఎం.యామిని ఎల్.శ్రీనిష్ ఎల్.శ్రీహిత్ స్వర్ణం సాధించగా, సిహెచ్ సహస్ర, గంజి.మనస్విత, రజతం సాధించారు. అకాడమీ నిర్వాహకుడు పృథ్వీ గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. నేషనల్ తైక్వాండో చాంపియన్ షిప్-2024లో తెలంగాణ చిన్నారులు ప్రతిభ కనబరిచారు. 12, 14 సంవత్సరాల కేటగిరీలో తెలంగాణ రాష్ట్రం నుంచి 13 మంది బాల బాలికలు పాల్గొన్నారు. అందులో ఉప్పల్ కు చెందిన అచీవర్స్ తైక్వాండో అకాడమీ తరపున పాల్గొన్న ఐదుగురిలో ఎం.యామిని ఎల్.శ్రీనిష్ ఎల్.శ్రీహిత్ స్వర్ణం సాధించగా, సిహెచ్ సహస్ర, గంజి మనస్విత, రజతం సాధించారు. అకాడమీ నిర్వాహకుడు పృథ్వీ గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.



హిమాయత్ నగర్ హైదర్ గూడ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్నెస్ ప్రో జిమ్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి, రామన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, జనవరి 5 (నిఘా న్యూస్):*

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే సాయం 25 వేలు



**వలిగొండ, జనవరి 5 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నీలం లలిత భర్త, నీలం బాబురావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకాల కృష్ణయ్య, కాసుల వెంకన్న, సంజీవరెడ్డి, వేములకొండ మాజీ ఎంపిటిసి సామ రామిరెడ్డి, ఆరూరి నరసింహ, సింగల్ విండో డైరెక్టర్ చేగూరి మచ్చగిరి కొండూరు భాస్కర్, గోపరాజు పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, పులగూర్ల లింగారెడ్డి, పాలకూర్ల మల్లేశం, చిల్లర స్వామి,వల్లమల్ల బిక్షపతి సిపిఎం నాయకులు గాజుల ఆంజనేయులు, వెంకటేశం బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా శివాలయం నిర్మాణ పనులు

**వలిగొండ, జనవరి 5 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని అరూరు గ్రామం శివాలయ ఆలయ పనులు శరవేగంగా జరుగుతుండడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం గర్భగుడి గుమ్మం నిలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టేడి జనార్ధన్ రెడ్డి, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

### నేడు మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి, జనవరి 5 (నిఘా న్యూస్):** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నేటి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించనున్నట్లు తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్జీదారులు వినతి పత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

## పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ



**పెబ్బేరు, జనవరి 5 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణంలో ఎంఆర్సి భవనం నందు పీఆర్ టీయూ టీఎస్ క్యాలెండర్ స్థానిక ఎంఈఓ యస్.జయరాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఎంఈఓ యస్.జయరాములు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలే ప్రధాన ఎజెండాగా తీసుకొని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే ఏకైక సంఘం పిఆర్టియు టీఎస్ సంఘం అని,ఉపాధ్యాయులు విద్యార్థుల, పాఠశాల శ్రేయస్సే తమ ప్రధాన లక్ష్యంగా భావించి చిత్తశుద్ధితో పనిచేస్తున్నటువంటి సంఘం పిఆర్టియు టీఎస్ సంఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విష్ణువర్ధన్ రావు,గుమ్మడం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వి.నరసింహారావు, పెబ్బేరు మండల అధ్యక్షులు డి.చిన్న రాములు, ప్రధాన కార్యదర్శి బి.దుర్గాప్రసాద్ యాదవ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.నరసింహ గౌడ్, కే.చంద్రశేఖర్ రెడ్డి, పి.శివశంకర్ యాదవ్,పి.మహేష్ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ వర్ధన్ రెడ్డి,రాష్ట్ర మహిళా కార్యదర్శి షర్మిష్ఠ దేవి,రాష్ట్ర కార్యదర్శి దాయనంద్,మహిళా కార్యదర్శి సుమతి,శ్రీరంగాపురం మండల అధ్యక్షులు వి.రాజు,ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం నారాయణ, ప్రాథమిక సభ్యులు కృష్ణయ్య గౌడ్, రాఘవేంద్ర సాగర్, పావని,మహమూద్ పాషా, తిరుపతి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేరణ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

**ముఖ్య అతిథిగా హాజరైన కేకే మహేందర్ రెడ్డి**



**ముస్తాబాద్, జనవరి 5 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు. వీరితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సడిమేల బాలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకే మహిసిందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రేరణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థ స్థాపక అధ్యక్షుడు కండి సురేష్ చదువుకునే వయస్సు నుండే పేదలకు సహాయం చెయాలనే అలోచన రావడం గొప్ప విషయమని ఇప్పుడు తన ఆలోచన నిజం చేసినందుకు అభినందిస్తున్నామని తెలిపారు. ముందుముందు ఇలాంటి సేవలు చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటూన్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు మండల నాయకులు గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# మీర్పేట్ కురుమ సంఘం క్యాలెండర్ విడుదల

- కురుమలు ఆర్థికంగా రాజకీయంగా బలపడాలి
- తెలంగాణ కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ మల్లేశం



**మీర్పేట్, జనవరి 5 (నిఘా న్యూస్):** కురుమలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం అన్నారు. ఆదివారం మీర్పేట్ లో రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమలు ఐకమత్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. కురుమలు సొసైటీలు ఏర్పాటు చేసుకోసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. రంగారెడ్డి జిల్లాలో కురుమ సంఘం భవనం ఏర్పాటుకై కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇస్తామని వీలైతే ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కురుమలకు దామాషా ప్రకారం టికెట్లు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలను కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు సిద్దాల దశరథ మాట్లాడుతూ ఐకమత్యంగా ఉండి వ్యాపారాల్లో అభివృద్ధి సాధించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, కురుమ సంఘం హాస్టల్ చైర్మన్ కొలుకుల నరసింహ, గొర్రెల కాపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణగోని సదానందం, సంఘం నాయకులు సిద్దల బాలప్ప సిద్దాల శ్రీశైలం, మీర్పేట్ అధ్యక్షులు దేవరింటి వెంకటేష్ అచ్చిని యాదగిరి సిద్దాల జగదీష్ మేకల ప్రశాంత్ పద్మశ్రీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

## 12 లక్షల సొంత నిధులతో సీసీ కెమెరాల ఏర్పాటు



**మనోహరాబాద్, జనవరి 5 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి గ్రామంలో 68 సీసీ కెమెరాలను దోమకొండ వెంకటరమణ తన తండ్రి అనంత రాములు సహోదరుడు విజయ్ ప్రసాద్ సంస్మరణ దినోత్సవ సందర్భంగా 12 లక్షల సొంత నిధులచే గ్రామంలోని పలు వీధుల్లో సీసీ కెమెరాలు బిగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. జీడిపల్లి గ్రామ వాస్తవ్యుడు వెంకటరమణ గ్రామానికి ఎంతో కొంత సహాయం చేయాలన్న సదుద్దేశంతో వారి యొక్క సొంత నిధులతో గ్రామంలో 68 సీసీ కెమెరాలు బిగించి గ్రామానికి కొంతమేర సేవ చేయాలన్న దృక్పథంతో బృహత్తర కార్యక్రమానికి పూనుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పరిశ్రమల యాజమాన్యాలు గ్రామాలలో సీసీ కెమెరాలు అమర్చడం చూసామే తప్ప ఇంత పెద్ద మొత్తంలో గ్రామం కోసం ఏదో మంచి చేయాలన్న ఆలోచనతో ముందుకు వచ్చిన వెంకటరమణ గ్రామం కోసం, గ్రామంలోని ప్రజల కోసం, ఎక్కడ దొంగతనాలు చోరీలకు పాల్పడకుండా ఉండాలని పుట్టి పెరిగిన గ్రామానికి ఎంతోకొంత మేలు చేయాలన్న మంచి ఆలోచనతో ఈ కార్యక్రమానికి పూనుకున్నందుకు వెంకటరమణను అభినందించారు. అనంతరం దోమకొండ వెంకటరమణ జిల్లా ఎస్పీని, తూప్రాన్ డిఎస్పి, సిఐ, ఎస్ఐ లను శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యంగా వాహనదారులు సీటు బెల్టు, హెల్మెట్ ధరించుకొని వాహనాలు నడపాలని తెలిపారు. యాక్సిడెంట్ లో చనిపోయి కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్నారని వాహనం నడిపేవారు కంపల్సరీ లైసెన్సులు పొందాలని దీని ద్వారా కుటుంబానికి ఎంతో కొంత మేలు జరుగుతుందని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకట్ రెడ్డి సిఐ రంగాకృష్ణ ఎస్సై సుభాష్ గౌడ్, వెంకటరమణ కుటుంబ సభ్యులు, గ్రామంలోని వివిధ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# శ్రీ వాసవి వివాహ పరిచయ వేదిక సమావేశం



**కర్మన్ ఘాట్, జనవరి 5 (నిఘా న్యూస్):** శ్రీ వాసవి వివాహ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మెగా వధూవరుల పరిచయ వేడుకను కర్మన్ ఘాట్ లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించినట్లు వ్యవస్థాపకులు చంద్రశేఖర్ గుప్త, అధ్యక్షులు నీల సూర ప్రకాష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి రాములు గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు మాత్రమే ఈ సేవా సంస్థ పరిచయ వేదిక ద్వారా ఇరు కుటుంబాలను ఒకే దగ్గరికి చేర్చి వారి వివాహ మహోత్సవానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. దాదాపు ఆదివారం నిర్వహించిన ఈ పరిచయ వేడుకల్లో 140 మంది వరకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు చైర్మన్ జగినీ శ్రీనివాస్, రిజిస్ట్రేషన్ కమిటీ చైర్మన్ వాసుదేవ్, అరేంజ్మెంట్ కమిటీ చైర్మన్ నాచం సుధాకర్, ఫుడ్ కమిటీ చైర్మన్ ఇరుకుళ్ళ నరసింహ, రిసెప్షన్ కమిటీ చైర్మన్ బాల్రాజ్, మీడియా కమిటీ చైర్మన్ వనపర్తి కిషన్ గుప్తా, సలహాదారులు సుభకర్ రావు, దామోదర్ బాలరాజ్, కో చైర్మన్ లు రఘుపతి, రాఘవేంద్ర, అనిల్ కుమార్, కృష్ణయ్య బాలరాజు రాజేందర్ మాణిక్యం దుర్గేష్ లింగమూర్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న.. లక్ష డప్పులు,వెయ్యి మంది కళాకారులతో దండోరా

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ**

**మధిర, జనవరి 5 (నిఘా న్యూస్):** వర్గీకరణ సాధించే దిశగా తుది ఘట్టంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో లక్ష డప్పులు,వెయ్యి మంది కళాకారుల గొంతులతో దండోరా ప్రదర్శన,సభ ఉంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ తెలిపారు. శనివారం ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు మేకల రాజ అధ్యక్షతన ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సునీల్ మాదిగ మాట్లాడుతూ, గత ముప్పై సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ ఉద్యమం ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని సుప్రీంకోర్టు తీర్పు ద్వారా విజయాన్ని సాధించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు. వెయ్యి మంది కళాకారులు లక్ష మంది డప్పు కళాకారులు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో మహాకళా ప్రదర్శన నిర్వహిస్తామని ఈ ప్రదర్శనలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని అన్నారు. ప్రతి గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి డప్పు భుజాన వేసుకొని వచ్చి మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొండూరు రాజేష్ మాదిగ,తెల్లూరి రాజా రత్నం మాదిగ,గట్టి గుండె కిషోర్ మాదిగ,కుక్కల బాబు మాదిగ,చితిరాల జోసెఫ్ మాదిగ,గట్టి గుండె వెంకట్ మాదిగ,కోట జోసెఫ్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ ప్రకృతి శక్తి స్వరూపిణి

## బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ




**కోరుట్ల, జనవరి 5 (నిఘా న్యూస్):** స్త్రీ ప్రకృతిని నడిపించే పంచ శక్తులకు మూలమని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో 'అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం'లో భాగంగా శనివారం బ్రహ్మవైవర్త పురాణ సప్తాహ ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. పంచభూతాలు ఏ విధంగా సృష్టిని నడిపిస్తున్నాయో,ఆ పంచ శక్తులను ఇచ్చేటువంటి మాతృశక్తి స్త్రీ మూర్తిలోనే దాగుందన్నారు. భగవంతుడు మూల ప్రకృతిని ఐదు శక్తులుగా విభజించి పంచ మాతృకలుగా సృష్టించాడన్నారు. ప్రపంచంలో స్త్రీని శక్తి స్వరూపినిగా గౌరవించి, ఆరాధించే సంస్కృతి కేవలం మన భారతదేశంలోనే ఉందన్నారు. 'యత్ర నార్యాంతు పూజ్యంతే, తత్ర రమంతి దేవతాః' అనే ఆర్యోక్తి ఆధారంగా సనాతన భారత ధర్మం ప్రతి కాలంలో స్త్రీని గౌరవించిదన్నారు. మానవ జీవన వికాసానికి స్త్రీమూర్తే ఆధారమని, కుటుంబం సక్రమంగా నడవాలంటే స్త్రీ మూర్తి మార్గమని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ,కోశాధికారి రేగుంట రాజారాం,కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు డాక్టర్ వేముల ప్రభాకర్, వనపర్తి చంద్రం,భోగ శ్రీధర్,మంచాల రాజలింగం, దొంతుల సుందర వరదరాజన్, వద్నాల రామారావు, భానుమూర్తి,మహేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజు కుటుంబానికి చిన్ననాటి మిత్రుల చేయూత

**ముస్తాబాద్, జనవరి 5 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన పర్స రాజు అనారోగ్యం కారణంగా గత 15 రోజుల క్రితం మరణించాడు. అతనికి భార్య జ్యోతి ఇద్దరు పిల్లలు సుదీక్షణ (6) శ్రీయన్ష్ (3) పిల్లలు ఉన్నారు. మృతుడు రాజుతో చదువుకున్న తోటి తరగతి మిత్రులందరూ కలిసి 20 వేల నగదును వారి కుటుంబ సభ్యుల ఖాతాలో ముస్తాబాద్ సొసైటీ లో ఫిక్స్ డిపాజిట్ చేయించి ఆ బాండ్ అలాగే నాలుగు వేల రూపాయల నగదును రాజు కుటుంబ సభ్యులకు అందించారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు. మాతో చదువుకున్న మిత్రులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని శీలం స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శీలం స్వామి,చింతోజు అమర్, వట్టెల రమేష్, సందుపట్ల శ్రీనివాస్, మాచర్ల శేఖర్, మిడిదొడ్డి బాలయ్య, అనమేని నర్సింలు, ఎస్కే దస్తగిరి, కొమ్మాట సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి ప్రమాణం

- సమానత్వానికి బసవేశ్వరుని ఆశయాలు మార్గదర్శకం
- లింగాయత్ అభివృద్ధి కోసం ఫెడరేషన్ ఏర్పాటు
- జాహిరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్




**సంగారెడ్డి, జనవరి 5 (నిఘా న్యూస్):** సమాజంలో మానవతావాదం, సమానత్వం ప్రోత్సహించేందుకు లింగాయత్ సమాజం కృషి చేస్తున్నదని జాహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ అన్నారు. ఆదివారం పోతిరెడ్డిపల్లి జేఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బసవేశ్వరునికి పూలమాలలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సమాజం ఉద్దేశి%శీ%చి మాట్లాడుతూ సమాజ మార్పు కోసం బసవేశ్వరుడు సేవలు అభి వర్ణించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రముఖ సంఘసంస్కర్త, మత సంస్కర్తగా 12వ శతాబ్దంలో లింగాయత్ మతానికి పునాదులు వేశారని గుర్తు చేశారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా, సమాజంలో సమానత్వం, మానవ హక్కులు నెలకొల్పడంలో ఆయన కృషి అమోఘమని తెలిపారు. కుల, లింగ, మతభేదాలకు అతీతంగా జీవించాలన్న బసవేశ్వరుని ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు. కర్మనే మోక్ష సిద్ధాంతం ద్వారా ప్రతి వ్యక్తి సమాజానికి సేవ చేయడం ద్వారా మోక్షాన్ని పొందగలరని షెట్కర్ తెలిపారు. వీర శైవ లింగాయత్ సమాజం బసవేశ్వరుని ఆశయాలను సాధించడానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. స్త్రీ సాధికారతకు బసవేశ్వరుని కృషి వేల కట్టలేమని టీజీ ఐసీసీ చైర్మన్ నిర్మలా రెడ్డి అన్నారు. బసవేశ్వరుడు మహిళల సాధికారత కోసం విశేష కృషి చేశారని పేర్కొన్నారు. మహిళలలు విద్య, ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యం ఇచ్చి, సమాజ అభివృద్ధిలో వారి పాత్రను పెంపొందించారని తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ బసవేశ్వరుని ఆశయాలు సర్వమత సమానత్వాన్ని, ప్రోత్సహించాయని పేర్కొ న్నారు. రాజకీయాలకు అతీతంగా లింగాయత్ ఉండటం సమాజ ప్రగతి దోహద పడుతుందని తెలిపారు. రాష్ట్రంలో 40 లక్షల మందికిపైగా వీరా శైవ లింగాయత్ లు ఉన్నారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సమాజ అభివృద్ధి కోసం పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు మాట్లాడుతూ రిజర్వేషన్ అమలు కోసం కలిసికట్టుగా పోరాడాలని కోరారు. త్వరలో లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు జరుగుతుందని ఎంపీలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిద్దేశ్వర్, ఇప్పపల్లి నర్సింలు, చెంద్రశేఖర్, రాజేశ్వర్, సంధ్య, మహిళా నాయకులు అరుణ, శారద తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బలోపేతమైన బిజెపి

- రానున్న అన్ని ఎన్నికల్లో బిజెపి జెండా ఎగుర వేస్తాం
- సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి
- కృష్ణ మూర్తి చారి ఆధ్వర్యంలో బిజెపి లో చేరికలు




**రాంచంద్రాపురం, జనవరి 5 (నిఘా న్యూస్):** రానున్న అన్ని ఎన్నికల్లో బిజెపి జెండా ఎగుర వేస్తామని సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం లో గల 111 భారతి నగర్ డివిజన్ లోని హెచ్ ఐ జీ కాలనీలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణ మూర్తి చారి ఆధ్వర్యంలో పలువురు బిజెపి పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమానికి గోదావరి, హాజరై పార్టీ లో చేరిన వారికి కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రపంచంలోనే దేశం నెంబర్ వన్ గా నిలవడానికి ప్రతీ ఒక్కరి పాత్ర ఉందని, దేశం మొత్తం ఏకమై నరేంద్ర మోడీని ముచ్చటగా మూడో సారి ప్రధాన మంత్రిని చేశారని అన్నారు. గతంలో 10 మంది లేని నియోజకవర్గం నేడు ఈ స్థాయికి రావడానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆ రోజు కష్ట పడ్డవారు ఈరోజు పెద్ద స్థానం లో ఉన్నారని, వారే మనకు ఆదర్శమని, అదే బాటలో మనం కూడా నడవాలని కోరారు. గతంలో మేము ఓడి నప్పటికీ ప్రజల మధ్యలోనే ఉన్నామని, మమ్మల్ని ఎవరు పట్టించుకోరని ఎంపీగా రఘునందన్ రావు గెలిచాక అన్ని పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న హెచ్ ఐ జీ కాలనిలో ఇప్పుడు రోడ్డు వేయడం జరిగిందని, దీనికి చాలా మంది అడ్డుపడ్డారు. కానీ ఎవ్వరు అడ్డొచ్చినా అభివృద్ధిని ఆపలేరని తెలిపారు. వచ్చే నెలలో లింగంపల్లి పై ఓవర్ బ్రిడ్జి ని ప్రారంభించనున్నట్లు, త్వరలోనే మెట్రో కూడా రాబోతుందని తెలిపారు. ఎంపీ గెలినప్పుడు రఘునందన్ రావు ఎంపీ అంటే మెట్రో పక్కా అని అన్నారని తెలిపారు. మెట్రో ట్రైన్ ను పటాన్ చెరు వరకు మంజూరు అయిందని, త్వరలోనే సంగారెడ్డి వరకు పొడిగిస్తామన్నారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీ పాగా వేయడం పక్కా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని. డివిజన్ లో పార్టీ మరింత బలపడి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఎంతోమంది సీనియర్లు ఓపికగా ఉన్నారని, వాళ్లందరికీ తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. కృష్ణ మూర్తి చారి మాట్లాడుతూ కొన్ని కారణాల వల్ల ఇతర పార్టీ కి పని చేయాల్సి వచ్చిందనీ ఇప్పుడు ఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవా పట్టిస్తున్నారని, కొన్ని పార్టీ ల్లో ప్రజలను మాటలతో మభ్య పెట్టారని తెలిపారు. కష్టపడి పనిచేసే పార్టీ బిజెపి పార్టీ అని తెలిపారు. కొందరి చెప్పే మాయ మాటలు నమ్మవద్దనీ. బిజెపి అంటే ఇంటి పార్టీ లా భావించి పని చేస్తున్నారని, దేశం కోసం, జాతి కోసం పని చేస్తాం, ఒకే తాటిపై నిలబడి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుందన రజని, 112 డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్, 111 డివిజన్ అధ్యక్షులు నందా రెడ్డి,ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిల్లా రవి, వీరప్రతాప్, రామచంద్రమూర్తి,దాసరి శ్రీనివాస్,ఓబీసీ మోర్చా నాయకులు బండి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. కే.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో దాదాపు 100 మందికి పైగా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాస్ చారి, సునంద, అనిత, రాజేందర్ చారి, సాయి వెంకట హర్ష, సుజాత, శ్రీనివాస్ చారి, మధు చారి, రాజేందర్, నాగరాజు, మానయ్య, నారాయణ చారి, సత్యనారాయణ, సుమిత్ర, ఉమా దేవి, కళ్యాణి, జ్యోతి, స్వప్న, గోపాల్, శశి, నర్సింహా చారి, సునీల్, మల్లారెడ్డి, పవన్ సునీల్, ప్రణీత్, ప్రనవ్, సంగమేష్ తదితరులు పార్టీలో చేరారు.

## నోబుల్ టీచర్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**పలమనేరు, జనవరి 5 (నిఘా న్యూస్):** పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం క్యాలెండర్ లు డైరీలు ఆవిష్కరణ జరిగింది. స్థానిక కార్యాలయంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లు, డైరీలను యూనియన్ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అదేవిధంగా అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను సైతం ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రెడ్డి రమేష్, జిల్లా అధ్యక్షులు జయప్రకాశ్ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు మునస్వామి ఏఆర్.కుమార్ ప్రధాన కార్యదర్శి రామయ్య, జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ బాబు రెడ్డి, చిత్తూరు అర్బన్ యూనిట్ అధ్యక్షురాలు దేవకి లతో పాటు అఖిల గాండ్ల తెలుగులో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏఆర్.కుమార్, ఉపాధ్యక్షులు శ్రీధర్ బాబు శ్రీహరి సభ్యులు ఆనంద్ పళణి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**నాచారం, జనవరి 5 (నిఘా న్యూస్):** నాచారం రాఘవేంద్ర నగర్ లోని పోచమ్మ గుడి వద్ద ఆదివారం మున్నూరు కాపు సంఘం నాచారం డివిజన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి విచ్చేసి, వారు వేసిన ముగ్గులను చూసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న, రాజబాబు, తోట ప్రభావతి, శ్రీనివాస్, దోర్నాల లీలావతి, పప్పుల రవీందర్, సాయిరాం, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాయకులు సాయి జన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, దాసరి కర్ణ, రామచందర్, లడ్డు, శివ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి




**కీసర, జనవరి 5 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా లో పర్యటనలో జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15ని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలనీ, అలాగే గోర్ బోలి భాషను ఎనిమిదో వ షెడ్యూల్లో చేర్చాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో లంబాడీల జనాభా 16 కోట్లు, తెలంగాణలో 47 లక్షల బంజారాలు ఉన్నారని, లంబాడి జాతికి ఉన్న ఏకైక గుర్తింపు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్, బంజారా జాతిని ఏకం చేసి సన్మార్గంలో నడవాలని జాతీ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన మహా గొప్ప వ్యక్తి సేవలాల్ మహారాజ్ అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నరేష్ నాయక్ జిల్లా నాయకులు కిషన్ నాయక్, చంద్రబాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 416 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణానికి అనుమతులు

### మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ బాలమణి



**బాలాపూర్, జనవరి 5 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ వార్డు కార్పొరేటర్ బైగళ్ళ బాలమణి విజ్ఞప్తి మేరకు గాయత్రి నగర్ జంక్షన్ గా టీకేఆర్ కమాన్ నుండి మందమల్లమ్మ క్రాస్ రోడ్ వరకు 416కు కోట్ల రూపాయలతో సిక్స్ లైన్ బై డైరెక్షన్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బైగళ్ల బాలమణి శనివారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గజ్జెల రామచందర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బైగళ్ళ ఓం ప్రకాష్, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల అంటే జీవన్ రెడ్డి.. జీవన్ రెడ్డి అంటేనే జగిత్యాల

### 1ఘనంగా జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జగిత్యాల, జనవరి 5 (నిఘా న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ లో మాజీ మంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి 74 వ జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉదయమే జీవన్ రెడ్డి ఇంటికి తరలివచ్చి, శుభాకాంక్షలు తెలిపారు. జీవన్ రెడ్డి 74వ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం జంబి గద్దె హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం శ్రీ కోదండ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో, మార్కండేయ దేవాలయంలో జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. జీవన్ రెడ్డి నీ కలిసి పూల బోకెలతో శుభాకాంక్షలు తెలిపేందుకు క్యూ కట్టారు. జీవన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జీవన్ రెడ్డి అభిమానులు, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేసి, జీవన్ రెడ్డి పై తమ అభిమానం చాటుకున్నారు. మోతే మాజీ ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి జీవన్ రెడ్డి 74 వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని 74 కిలోల భారీ కేకు తీసుకురాగా, అభిమానులు, కార్యకర్తలు, నాయకుల మధ్య జీవన్ రెడ్డి కట్ చేశారు. గజమాలతో సత్కారం జీవన్ రెడ్డి 74 వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని రజనీ కాంత్ భారీ గజమాల తీసుకు రాగా, క్రేన్ సాయంతో భారీ గజ మాలతో, అభిమానుల కేరింతలు, డీ జీ పాటల మధ్య జీవన్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు. అభిమానుల కోసం అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల అంటే జీవన్ రెడ్డి. జీవన్ రెడ్డి అంటే జగిత్యాల అనే విధంగా అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చెరవేయాల్సిన బాధ్యత కార్యకర్తల పై ఉంది. కార్యకర్తల అండదండలు ప్రజాభిమానాన్ని మించిన హోదాలు ఏవి లేవు. శాసన మండలిలో ప్రతి అంశంపై మాట్లాడినట్లు వివరించారు. ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వాన్ని నిలదీశాను అని పేర్కొన్నారు.

## హెచ్ఎంటి నగర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

### పాల్గొన్న నాచారం కార్పొరేటర్ శాంతి

**నాచారం, జనవరి 5 (నిఘా న్యూస్):** నాచారం హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతి తో కలిసి ఆదివారం వెల్ఫేర్ భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెచ్ఎంటి నగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్ అందుబాటులోఉంటూసమస్యలనుఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ కిరణ్, రామ్ కోటేశ్వరరావు, నరసింహ సతీష్, కులకర్ణి, బుచ్చయ్య, కిషన్, నర్సింగ్ రావు, నరసింహ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**మేడిపల్లి, జనవరి 5 (నిఘా న్యూస్):** మేడిపల్లి శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. మేడిపల్లి శ్రీ వీరాంజనేయ ఆలయ ప్రాంగణంలో శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ సంఘం ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్, విశ్వ కర్మ సంఘం సభ్యులు, మేడిపల్లి మండల వివిధ కుల సంఘాల నాయకులు, పలు కాలనీల అధ్యక్షులు, కార్పొరేషన్ లోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం కడప జిల్లా 12వ మహాసభల్లో జిల్లా కమిటీ కార్యదర్శిగా రెండవ దఫా ఎన్నికైన జి.చంద్రశేఖర్.**

*-కడప, జనవరి 5 (నిఘా న్యూస్):*

## ఘనంగా బండల మల్లన్న జాతర మహోత్సవం

- మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు, జనవరి 5 (నిఘా న్యూస్):** మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, గూడెం పల్లవి విక్రమ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి

**అమీన్ పూర్ద, జనవరి 5 (నిఘా న్యూస్):** నూతన కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో గల విగ్నేశ్వర కాలనీ అసోసియేషన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి కాలనీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళామని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. మంచినీటి గుర్తుతో నిత్యం ఇబ్బందులు పడే మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి రక్షిత మంచినీళ్లు అందించిన ఘనత తమ పాలకవర్గానికి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణ, బిజిలి రాజు, చంద్రకళ గోపాల్, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యలపై పోరాడే అతిపెద్ద యూనియన్ టీయూడబ్ల్యూజే

### రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్



**పెబ్బేరు, జనవరి 5 (నిఘా న్యూస్):** జాతీయ,రాష్ట్ర స్థాయిలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడే యూనియన్ ఐజేయూకు అనుబంధంగా ఉన్న టీయూడబ్ల్యూజే అని సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. ఆదివారం పెబ్బేరు పట్టణంలో నిర్వహించిన పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఉమ్మడి మండల విలేకరులు వారి సమస్యలను రాష్ట్ర, జిల్లా నాయకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ తాను పూర్వ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ప్రైవేట్ స్కూల్స్ లో చదివే పిల్లల ఉచిత విద్య విషయంలో అప్పటి డీఈవో సుశాంధ్ర రావుతో మాట్లాడి ప్రొసీడింగ్స్ ఇప్పించానని చెప్పారు. అలాగే ఎంతోమంది పాత్రికేయులకు అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా వైద్యం కూడా ఉచితంగా చేయించామని తెలిపారు. వైద్య విభాగానికి ఒక ప్రధాన సభ్యున్ని కూడా జిల్లా హెడ్ క్వాటర్లో నియమించామని గుర్తు చేశారు. ఇక ఇండ్ల స్థలాల విషయంలో రాష్ట్రంలోనే పెబ్బేరు మొదటి స్థానంలో ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. దీనికి కారణం కూడా టీయూడబ్ల్యూజే అని చెప్పారు. చిన్న చిన్న పొరపాట్లు ఏదైనా జరిగినా సరి చేసుకుని యూనియన్ ను ముందుకు నడిపించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి సమస్యను రాష్ట్ర ప్రభుత్వంతో గళమెత్తి జర్నలిస్టులకు కావలసిన విద్య, వైద్యం, అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలపై మొదటి నుంచి కొట్లాడి ఇప్పించిన ఏకైక యూనియన్ మనదే అని పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర నాయకులు క్షణ్ణంగా చర్చించి వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ అక్రిడిటేషన్ వచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నామని, అర్హత గల ప్రతి ఒక్కరికి కార్డులు వస్తాయని అన్నారు. ఇప్పుడు వచ్చే అక్రిడిటేషన్ కార్డులో మూడు ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. ఒక కార్డుతో అన్ని వసతులు కల్పించే విధంగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ తెలియజేశారు. పెబ్బేరుకు మొదటి నుంచి ప్రాధాన్యత ఇస్తున్నామని, జిల్లాలోనే పెబ్బేరులో ప్రెస్ క్లబ్ ను ఓ క్రమశిక్షణ మార్గం వైపు తీసుకెళ్తూ వార్తలు రాసే వారికే ప్రాముఖ్యత ఇస్తూ ముందుకు తీసుకెళుతున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్ కు వారి బృందానికి అభినందనలు తెలియజేశారు. అలాగే సీనియర్ పాత్రికేయులకు రాష్ట్రంలో, జిల్లాలో ప్రాధాన్యత ఇస్తానని మాటిచ్చారు. కార్యక్రమ అనంతరం మధు గౌడ్ ను శాలువాతో పెబ్బేరు, శ్రీరంగాపూర్ విలేకరులు ఘనంగా సన్మానించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల విలేకరులకు పెబ్బేరు, శ్రీరంగాపూర్ ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు బాలవర్ధన్, రంగస్వామిలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఊషన్న,బాలస్వామి,పోలిశెట్టి బాలకృష్ణ,పొర్ణా రెడ్డి, ప్రశాంత్, మాధవరావు, వెంకటన్న గౌడ్, రాజు, మణ్యం, విజయ్, వహీద్, నర్సింహరాజు, రవికాంత్,అంజి,రమేష్ శెట్టి,శ్రీనివాస్,బాలరాజు,రవీందర్ గౌడ్ ,గోరటి రమేష్,విజయ్ కుమార్,కిరణ్ కుమార్ గౌడ్,రాజేంద్రప్రసాద్ శెట్టి,గోపాలకృష్ణ, పరుషరాముడు,మందడి చిరంజీవి,అతీక్ పాష,టి.జి. శ్రీకాంత్,వేణు సాగర్,వెంకటేష్ గౌడ్,కిట్టు శర్మ,నరేష్, బాలరాజు,హరీష్ గౌడ్,నారాయణ,రాజ్ కుమార్, శ్రీనివాసులు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా సహకార సంఘం ఎన్నికలు

### అధ్యక్షులుగా బండారి రాజేశ్వర్ నియామకం



**వరంగల్, జనవరి 5 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని కరీమాబాద్ కురుమలకు ఇలవేలుపు బీరన్న దేవాలయంలో ఆదివారం శ్రీకృష్ణ పరస్పర సహకార పరపతి సంఘం మహాసభ నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు ఏరకోటేశ్వర్ అధ్యక్షులు బండారి రాజేశ్వర్ ఉపాధ్యక్షులు కోరే కుమారస్వామి, నాగరాజు కార్యదర్శి మురికి కుమారస్వామి సహాయ కార్యదర్శి మండల కొమురెల్లి కోశాధికారి దయ్యాల వీరేశం సహాయ కోశాధికారి మురికి రవి, ఆర్గనైజర్స్ గొట్టె మల్లేశం ముఖ్య సలహాదారులు కంకలమల్లేశం గౌడ శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు కోరే సాంబమూర్తి చీర రాజు ఎమ్మె వేణు కోరే రమేష్ మురికిరాజు కంకల శంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన సంఘ అధ్యక్షుడు బండారి రాజేశ్వర్ మాట్లాడుతూ గౌరవ సభ్యులు సలహాల మేరకు సంఘం అభివృద్ధికి కమిటీ కృషి చేస్తుందని సభ్యులు అవకాశాన్ని ఇచ్చిన దుర్వినియోగం చేయకుండా సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# కబ్జాదారుల చేతుల్లో నాగారం టౌన్ ప్లానింగ్



- సర్వే నెంబర్ 354లో ప్రభుత్వ భూమి కబ్జా
- అధికారుల దర్శకత్వంలో అక్రమ నిర్మాణం
- కబ్జాదారులకు అండగా నిలిచిన ప్రజా ప్రతినిధులు
- జిల్లా కలెక్టర్, హైడ్రాకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత శ్రీకాంత్ గౌడ్
- అయినా కొనసాగుతున్న బహుళ అంతస్తుల భవన నిర్మాణం

**నాగారం, జనవరి 5 (నిఘా న్యూస్):** నాగారం ప్రధాన రహదారిపై ఉన్న రాఘవేంద్ర హెూటల్ ఎదురుగా ఉన్నటువంటి బాలాజీ స్వీట్ హౌస్ నిర్వాహకులు సర్వే నంబర్ 354లో ఉన్నటువంటి 100 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తూ అక్రమ అంతస్తులు కడుతున్నారని కాంగ్రెస్ నేత శ్రీనాథ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో నాగారం మున్సిపాలిటీ జిహెచ్ఎంసిలో విలీనం అవుతున్న నేపథ్యంలో అక్రమ అదనపు అంతస్తులు నిర్మించుకునే వాళ్లు ఇదే సరైన సమయంగా భావిస్తుండడంతో అదనపు అంతస్తులు పుట్టగొడుగుల వెలుతున్నాయి ఇందుకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుండడంతో పుట్టగొడుగుల అదనపు అంతస్తులు వెలుస్తున్నాయి.

జిహెచ్ఎంసి రాకతో అనేక నిబంధనల వల్ల అదనపు అంతస్తులు నిర్మించు కోలేమని ఇప్పుడే నిర్మించుకోవాలని స్థానిక ప్రజాప్రతిని బహిటంగా చెబుతుండడం విశేషం, దీంతో పాత భవనాలపై స్లాబులు వేసే జాతర నడుస్తుందని ఆయన అన్నారు. నాగారం ప్రధాన రహదారిపై ప్రభుత్వ భూమి కబ్జా చేయడమే కాకుండ, అదనపు అంతస్తులు నిర్మాణం చేస్తున్నారని, అధికారులు చూసీచూడనట్లుగా వ్యవ హరించడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా అక్రమ నిర్మాణా లకు కొనసాగించడం విశేషం అని అన్నారు. మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఒకవైపు అక్రమ నిర్మాణాలపై కొరడా జూలిపిస్తున్న నాగారం మున్సిపాలిటీలో ఇస్తా రాజ్యంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు మున్సిపాలిటీ పరిధిలో అనేక కాలనీలో అదనపు అంతస్తులు కోకోల్లలుగా నిర్మాణం అవుతున్నాయని అన్నారు. ఈ విషయంపై కలెక్టర్ జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని, ప్రభుత్వ స్థలం 100 గజాలను కబ్జా నుంచి విడిపించి ప్రజల అవసరాల కోసం పార్క్ నిర్మాణాలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ విషయంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు.





## ఆలయం నుండి కట్ట మైసమ్మ విగ్రహం తొలగింపు

### విగ్రహం తొలగించిన వారిపై చర్యలకు డిమాండ్
### నారపల్లి గ్రామస్తుల ఆందోళన



**ఘట్‌కేసర్, జనవరి 5, (నిఘా న్యూస్):** కట్ట మైసమ్మ తల్లిని తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నారపల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి గ్రామం 15వ వార్డు పరిధిలోని సర్వేనెంబర్ 48గల భూమిలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు దొంగచాటుగా కట్ట మైసమ్మ తల్లి ఆలయాన్ని ధ్వంసం చేయడానికి పూనుకొని అమ్మవారి ఆలయం నుండి అమ్మవారిని బయటకు తీసి పక్కకు పెట్టిన విషయాన్ని చుట్టుపక్కల వాళ్ళు గమనించిన వారిని ప్రశ్నించగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు తీయమని చెప్పినట్లు వారు వివరించారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు అమ్మవారి ఆలయాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని భీష్మించి కూర్చున్నారు. దీంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున గుమ్మడి పెద్ద ఎత్తున జై కట్ట మైసమ్మ జై కట్టమైసమ్మ అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో 15వ వార్డు సీనియర్ నాయకుడు అబ్బావతి నరసింహ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జై కట్ట మైసమ్మ తల్లి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నారపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

## మియాపూర్‌లో దారుణం బండ రాయితో వ్యక్తి హత్య



**శేరిలింగంపల్లి, జనవరి 5 (నిఘా న్యూస్):** మియాపూర్‌లో దారుణం చోటుచేసుకున్నది. ఓ గుర్తు తెలియని వ్యక్తి(35)ని హంతకులు ఇటుక రాయితో తలపై మోది దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి హఫీజ్ పెట్ రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి(35)ని ఇటుక రాయితో తలపై మోది దారుణంగా హత్య చేశారు. ఆదివారం ఉదయం సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మియాపూర్ పోలీసులు రైల్వే స్టేషన్ వద్ద ఉన్న సీసీ పుటేజిలను పరిశీలించి హంతకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

### విశాఖ కలెక్టరేట్‌లో మంత్రి సమీక్ష




**విశాఖపట్నం, జనవరి 5 (నిఘా న్యూస్):** అందరూ కలిసికట్టుగా మిషన్ మోడ్ తో పనిచేసి జనవరి 8న విశాఖలో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం చేయాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు అనంతరం విశాఖ కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులు కూటమి ప్రజా ప్రతినిధులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సారిగా ప్రధాని ఏపీకి వస్తున్నారని ఇదొక చారిత్రాత్మక పర్యటనని తెలిపారు.

## ప్రభుత్వ భూముల్లో... నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కరెంటు మీటర్లు

### ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారులు





**ఇల్లందు, జనవరి 5 (నిఘా న్యూస్):** ఇల్లందు షెడ్యూల్ ప్రాంతమైన 609 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిని అప్పటి బీఆర్ఎస్ పాలనలో రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై కొందరు తమ పేర్లపై పట్టాలు పొందారనే వాదనలు అనేకం. రెవెన్యూ మున్సిపల్ అధికారుల అండతో నే ప్రభుత్వ భూములు కనుమరుగు అవుతున్నాయంటూ స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. ఖాళీ జాగా కనపడితే చాలు, ప్రైవేటు, ప్రభుత్వ స్థలం తేడా లేదు పాగా వేయడమే పనిగా పెట్టుకున్నారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ నిర్మాణాలపై గతంలో ఆర్డిఓ దృష్టికి వెళ్లగా వారి ఆదేశాల మేరకు 609సర్వే నెంబర్ గల ప్రభుత్వ స్థలములో అక్ర మంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చి వేయడం జరిగిందని పేర్కొన్నారు. కొన్ని రోజులు సద్దుమణిగాక మరల అక్రమార్కులు మున్సిపల్ అధికారుల అండతో కొందరు ఇలాంటి (4-5-292 /ఎ/ఎ/-1) ఇంటి నెంబర్లు పొందారని అన్నారు. అధికారులు ఇష్టం వచ్చిన రీతిలో నెంబర్ లు కేటాయిస్తూ అక్రమార్కులు కరెంట్ మీటర్లు పొందేందుకు సహకరించారనే విమర్శలు అనేకం ఉన్నాయి.ప్రభుత్వ భూములలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలకు ఎలాంటి సర్వే లేకుండా ఇంటి నెంబర్లు ఎలా కేటాయిస్తారు.ఇలాంటి అధికారుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించే అధికారులు అక్రమార్కులకు భజన పరులుగా మారుతూ భూములను వాళ్లకు అప్పచెప్పి ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములలో నిర్మాణాలు చేపడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఏ అధికారి స్పందించక పోగా కబ్జాదారులకు వత్తాసు పలకడం వెనక అంతర్యం ఏమిటని అంటున్నారు.కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు కనుమరుగవుతున్నా చోద్యం చూడటం తప్ప ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి పట్టాలు పొందిన వారిపై వారికి సహకరించిన అధికారులపై కేసులు నమోదు చేయాలంటున్నారు.ఇట్టి కబ్జాలపై జిల్లా కలెక్టర్ కు ఐటిడిఏ పీఓ దృష్టికి తీసుకెళుతున్నట్టు స్థానికులు తెలిపారు.

## అయ్యప్పసొసైటీలో.. ఐదు అంతస్తుల భవనం కూల్చివేత

### షోకాజ్ నోటీసులు ఇచ్చినా పట్టించుకోక పోవడంపై హైడ్రా మండిపాటు



**శేరిలింగంపల్లి, జనవరి 5 (నిఘా న్యూస్):** చెరువులు, కుంటలను ప్రభుత్వ స్థలాల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో వెలిసిన అక్రమ నిర్మాణాలపై కన్నేసింది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజీలోని అయ్యప్ప సొసైటీలో 684 గజాలలో అక్రమంగా నిర్మించిన భవనానికి గతంలో జీహెచ్ఎంసీ నోటీసులపై హైకోర్టు స్టే ఇచ్చింది. అయితే ఆఉత్తర్వులను పట్టించుకోకుండా, సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మించడంపై ఇటీవల స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు హైడ్రా, రెవెన్యూ, జీహెచ్ ఎంసీ అధికారులతో కలసి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధారించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడంపై జీహెచ్ ఎంసీ అధికారులు కూల్చివేతకు సంబంధించి షోకాజ్ నోటీసు ఇచ్చినా పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. దీంతో శనివారమే సదరు భవనాన్ని కూల్చివేయాలనుకున్నారు. కానీ ట్రాఫిక్ సమస్యల కారణంగా ఆదివారం ఉదయానికి పోస్ట్ ఫోన్ చేశారు. దీంతో ఆదివారం కూల్చివేతలకు ఉపక్రమించారు.



## ఫిబ్రవరి 8న... సూర్యదేవుని కళ్యాణోత్సవాలు

### వివిధ పార్టీ నేతలతో ఉత్సవ కమిటీ సమీక్ష

**పెదపూడి, జనవరి 5 (నిఘా న్యూస్):** సకల ప్రాణికోటికి ప్రత్యక్షదైవం అయినశ్రీఉషా,పద్మిని,ఛాయా,సౌంజ్ఞ సమేత శ్రీసూర్య నారాయణ స్వామి కళ్యాణోత్సవాలను పార్టీలకు అతీతంగా గ్రామంలోని ప్రజలు, యువత కలిసి జరుపుకుందామని ఉత్సవ కమిటీ నేతలు పిలుపుని చ్చారు. పెదపూడిమండలం గొల్లలమామిడాడలో ఆదివారం శ్రీ ఉషా, పద్మిని, ఛాయా, సౌంజ్ఞ సమేత శ్రీసూర్యనారాయణస్వామి కళ్యాణోత్స వాలను పిబ్రవరి 8వతేదీన జరుపుకుంనేందుకు ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ సమావేశంలో ఉత్సవ కమిటీ నేతలు మాట్లాడుతూ శ్రీ ఉషా, పద్మిని, ఛాయా, సౌంజ్ఞ సమేత శ్రీసూర్యనారాయణస్వామి కళ్యాణోత్సవాలను పార్టీలకు అతీతంగా గ్రామంలోని ప్రజలు, యువత కలిసి జరుపుకుందామని పిలుపునిచ్చారు. దీనికి వివిద పార్టీల నుంచి వచ్చిన యువత మద్దతు పలికారు. శ్రీ సూర్యదేవుని కళ్యాణోత్సవాలను వైభవంగా జరుపుకోవాలని తీర్మానించారు. ఉత్సవంలో బాణాసంచా కాల్పులు,మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపపు కాంతులు,బుట్టబొమ్మలు, శక్తి వేశములు, డాన్స్ బేబి డ్యాన్స్ తదితర అంశాలపై చర్చించారు.

## రోడ్డు ప్రమాదంలో... తల్లి తండ్రి కూతురు మృతి

### తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొడుకు
### మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద జరిగిన ప్రమాదం పై పోలీసుల దర్యాప్తు





**మేడ్చల్, జనవరి 5(నిఘా న్యూస్):** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడ్చల్ చెక్ పోస్ట్ దగ్గర జాతీయ రహదారి పైన ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కాకినాడకు చెందిన బుల్లబ్బాయి, లావణ్య దంపతులు తమ కూతురు హర్షిత, సిద్దేశ్వర్‌తో టీవీఎస్ బైక్ పైన మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఉన్న తమ బంధువుల ఇంటికి వెళ్తున్న సమయంలో అదే రూట్‌లో వస్తున్న కంటైనర్ లారీ వెనక నుండి బలంగా ఢీ కొనడంతో భార్య, భర్తతో పాటు కూతురు అక్కడికక్కడే మరణించారు. కుమారుడు సిద్దేశ్వర్ కాళ్లపై నుండి టైర్లు వెళ్లడంతో తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మేడ్చల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతులను గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## రేపు టెక్కలిలో మినీ జాబ్ మేళా




**శ్రీకాకుళం, జనవరి 5 (నిఘా న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్హత కలిగి 18నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా మినీ జాబ్ మేళా కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలిలో జనవరి 7,2025న జరుగుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ తెలిపారు. 7వ తేది మంగళవారం నుంచి జాబు మేళా నిర్వ హించబడును. ఈ ఉద్యోగ మేళాలో స్థానిక, బహుళజాతి కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారు. అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. కావున అర్హత కలిగిన నిరుద్యోగ యువత విద్యార్హత పత్రాలు నకలు, ఆధార్ కార్డు నకలు,3 బయోడేటా పత్రాలు, 2పాస్పోర్ట్ సైజు ఫోటోలతో హాజరయ్యి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. మరిన్ని వివరాలకు 9493290012 నెంబర్‌ను సంప్రదించగలరు.

# భావ ప్రకటన స్వేచ్ఛపై మతోన్మాదుల దాడులు

- ప్రజాస్వామ్య దేశంలో భిన్న అభిప్రాయాలు కలిగి ఉండటం రాజ్యాంగ నైతిక హక్కు
- ఎడిటర్ వేణుగోపాల్ పై జరిగిన దాడిని ఖండించిన ప్రజా సంఘాలు

**శ్రీకాకుళం, జనవరి 5 (నిఘా న్యూస్):** డిసెంబర్ 29న హైదరాబాద్ వీక్షణం బుక్ స్టాల్‌లో ఎడిటర్ వేణుగోపాలపై జరిగిన దాడిని వివిధ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం తీవ్రంగా ఖండించింది. ఆదివారం పలాస మండలం బొద్దపాడులో పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్రి దానేష్ అధ్యక్షత వహించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించడం భిన్న అభిప్రాయాలు కలిగి ఉండటం, రాజ్యాంగం చెప్పినట్టు శాస్త్రీయ భావ జాలాలను ప్రకటన చేయటం మనిషి, నైతిక హక్కు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ హక్కును నేడు మతోన్మాద శక్తులు అడ్డుకోవడమే కాక భౌతికంగా నిర్మూలిస్తామని బహిరంగంగా ప్రకటన దేనికి సూచన,ప్రజాస్వామ్య దేశమా, నియంతృత్వపు దేశమా అని ఆవేదన వ్యక్తం చేశారు. ముప్పై మూడేళ్ల క్రితమే బాలాజీ పుణ్యక్షేత్రం బౌద్ధ క్షేత్రమే అనే ఈ పుస్తకము ప్రచురించబడింది. ఈ పుస్తకము అనేక భాషల్లో గూడ అనువాదమై ఉన్నది. ఇప్పుడు తెలుగులో కూడా అనువాదమై రిలీజ్ అయ్యింది. ఈ పుస్తకముతో వేణుగోపాల్ బృందానికి ఎలాంటి సంబంధం లేదు,కానీ ఆ పుస్తకము ఆవశ్యకత ఉన్నది అని భావించి తన బుక్ స్టాల్‌లో అమ్మకానికి పెట్టిన వేణుగోపాల్. ఇది నేరమైపోయింది. కొద్దిమంది దృష్టిలో ఇది కూడా దేశద్రోహమే అని బహిరంగంగా ప్రకటన చేస్తున్నారు.

ఒక శాస్త్రీయ భావం, భావజాలాన్ని కలిగి ఉండి దానిని మాట్లాడ్డం పుస్తక రూపంలో తీసుకురాటం అమ్మటం దేశద్రోహం ఎట్లా ఆవుతదో ప్రజలు గుర్తించాలని కోరారు. దేశంలో అనేక ప్రాంతాల్లో హేతువాదులని భౌతిక వాదులని వాళ్ల ప్రవేశపెట్టిన ఆలోచనలను అభిప్రాయాలని శాస్త్రీయంగా ఎదుర్కో లేక వాళ్లపై భౌతికంగా నిర్మూలిస్తున్న ఘటనలు చాలా ఉన్నాయని అన్నారు. ఈ రకమైన దాడులు సమాజాభివృద్ధికి మంచిది కాదనేది మా భావన. ప్రశ్నకు ప్రశ్న ద్వారా సమాధానం చెప్పాలి. చంపుతామని అనుకొని ప్రయాణమైతే ఏ సమాజం ఆరోగ్యవంతంగా ఉండదు.

భారత సమాజంలో కుల వ్యవస్థకు స్త్రీల వెనుకబాటు తనానికి, అంటరానితనానికి సమాజ మొత్తం వర్గాలుగా వర్ణాలుగా విడిపోవడానికి కారణ మైన అశాస్త్రీయ గ్రంథాలను భావజాలాలను ప్రశ్ని స్తున్న సాహిత్య వేత్త రచయిత వేణుగోపాలపై జరుగుతున్న అనేక రూపాల దాడులను ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఆయనపై వస్తున్న బెదిరింపులపై ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని కోరారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం చొరవ చూపాలి. ఈ సమావేశానికి పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్రి దానేష్ అధ్యక్షత వహించారు. దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా నాయకులు సాలిన వీరస్వామి, లక్ష్మణరావు, దుర్యోధన, గంగయ్య ఎర్రయ్య తదితరులు, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి పిండి వెంకట్రావు, పూర్ణచంద్రరావు దన్న కృష్ణ, పాతనపెల్లి వైకుంఠం, తెప్పలఢిల్లీ రావు ఆనంద్,లక్ష్మణ్ ,సిపిఐ (ఎంఎల్) నాయకులు కోనేరు రమేష్,మురళి, దిలీప్ బారికయ్య తదితరులు పాల్గొన్నారు



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com